# మన తొలివెలుగు

RNI: TGBIL/26/A2229

తెలుగు దినపత్రిక

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | ఆదివారం 19 జూలై 2026 | సంపుటి : 1 | సంచిక : 48 | పేజీలు : 8 | వెల : 2/-


## టీ-హబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది: కేటీఆర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ సరూర్ నగర్ వేదికగా జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ నమోదైన కీలక అంతరిక్ష విజయాన్ని పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత రికార్డు సృష్టించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ మరెక్కడో కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'టీ-హబ్' వేదికగానే పురుడు పోసుకుందని గర్వంగా ప్రకటించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయిన తరుణంలో... దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఘనత స్కైరూట్ కంపెనీకే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. మన హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా స్టార్టప్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన ఒక సంస్థ, ఇవాళ ప్రపంచ స్థాయిలో దేశం గర్వించేలా ఎదగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసిందని కేటీఆర్ తెలిపారు.



### సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య
## ప్రజాస్వామ్యానికే మచ్చ

- ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్, ఒలంపిక్ రెజ్లర్, రైతులు, ఇలా ఎవరినీ మోదీ సర్కార్ వదిలిపెట్టలేదని ఖర్గే వ్యాఖ్య
- ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే హక్కును రాజ్యాంగం కల్పిస్తోందన్న పవన్ ఖేడా
- వాంగ్‌చుక్ ఘటన దాని మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టింది

## మహిళల మద్దతుతోనే
# ప్రజా ప్రభుత్వం

- మహిళా పారిశ్రామికవేత్తలకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు అంశం పరిశీలిసాం
- ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పరామం పక్కన 1000 గజాలు, ఫ్యూచర్ సిటీలో ఎకరం స్థలం
- మహిళా పారిశ్రామిక వేత్తలకు వరాలు
- మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో త్వరలోనే ఇందిరా మహిళా శక్తి భవనాలు
- ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మాణం
- ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను తీసుకురావాలన్నది లక్ష్యం



హైదరాబాద్

మహిళా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిసా_మన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందని వివరించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పారామం పక్కన 1000 గజాలు ఫ్యూచర్ సిటీలో, ఎకరం స్థలం కేటాయించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఎఫ్ఎల్‌వో) హైదరాబాద్ విభాగం 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో మహిళ - మిగతా3లో

## కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్'
# రాయాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 'కాంగ్రెస్ మోసం చేసిన సరూర్‌నగర్‌లోనే 'యువ సంగ్రామ సభ' నిర్వహించాం
- 38 నెలల క్రితం కాంగ్రెస్ మాటలు నమ్మి యువత దగా పడింది
- రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదు
- అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలతో యువతను మోసం చేసిందని, ఆ మోసానికి సమాధానం చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యువత పిడికిలి బిగిస్తే పీఠాలు కదులుతాయి. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా డెత్ డిక్లరేషన్ రాయాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలు రాహుల్ గాంధీకి - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

- భక్తులు రావొద్దని అధికారుల సూచన
- ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తాత్కాలితకంగా నిలిపివేత

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

- 9 మంది మృతి- పలువురికి తీవ్రగాయాలు!
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రప్రభుత్వం
- పేలుడులో గాయపడినవారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించిన కేంద్రం





## అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

- సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడాన్ని తప్పుబట్టిన రాహుల్ గాంధీ
- విద్యా ఖర్చులు, పేపర్ లీకులు, విద్యార్థుల ఆత్మహత్యలే కీలక సమస్యలని వ్యాఖ్యలు

## నేను ఉన్నంతవరకు మరోసారి
# మీ సర్కారును రానివ్వను



- నిజాం వారసులకే ఇప్పుడు దిక్కులేదు
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతి వనానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించామన్న సీఎం
- అందెశ్రీ సమాధి వద్ద నివాళులు

హైదరాబాద్

మేకతోలు కప్పుకున్న తోడేలు ఇవాళ బయటికొచ్చిందని, మాజీ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే, ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని చెబుతున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ నియామకాల గురించి ఒక్కరోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిరుద్యోగులను ఎప్పుడైనా మనుషులుగా చూశారా అని నిలదీశారు. 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక, గ్రూప్-1 నిర్వహించామని, బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల - మిగతా3లో



## సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముంది
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోంది
- నిపుణులు సూచిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోంది
- వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం

హైదరాబాద్

వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని రాష్ట్ర నీటిపా రుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హోటల్ అవాసాలో "సింపోజియం" సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాతావరణ మార్పులు అంశంపై సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా- మిగతా3లో




## అమెరికా వీసా ఫ్లెక్సిబిలిటీకి చెక్

- తీవ్ర ఆందోళనలో భారత విద్యార్థులు!
- డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ విధానం రద్దు చేసిన అమెరికా
- ఎఫ్-1, జె-1, ఐ వీసా హోల్డర్లకు గరిష్ఠంగా నాలుగేళ్ల స్టే పరిమితి
- లక్షలాది భారతీయ విద్యార్థులపై ప్రభావం

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం

- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం
- ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'



# అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ- శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యా సంస్కరణల ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నిరసన స్థలం నుంచి దిల్లీ పోలీసులు సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి తరలించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు ఎక్స్‌లో (ట్విట్టర్) స్పందించిన రాహుల్ గాంధీ 'అసత్యం, హింసే మోదీ ప్రభుత్వ మూల సిద్ధాంతాలు. అహింసా మార్గంలో నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడం తప్పు.' అని పోస్ట్ చేశారు. దేశ భవిష్యత్తుకు పేపర్ లీకులు, పెరుగుతున్న విద్యా ఖర్చులు, విద్యార్థుల ఆత్మహత్యలు అత్యంత కీలకమైన సమస్యలని రాహుల్ పేర్కొన్నారు. ప్రభుత్వం పోలీస్ బలగాల్ని ఎంతలా ఉపయోగించినప్పటికీ ఈ అంశాలపై స్వరం వినిపిస్తున్న విద్యార్థులను, వారికి మద్దతుగా నిలిచే తమ లాంటి వారిని అడ్డుకోలేరని అన్నారు.

జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను శనివారం ఉదయం దిల్లీ పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుండటంతో వైద్యుల సలహా మేరకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసుల చర్యపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యను ఎండగడుతూ కాంగ్రెస్ నేత సోషల్ మీడియా వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాల్సింది పోయి, సోనమ్ వాంగ్‌చుక్‌ను నిరసన స్థలం నుంచి తొలగించారని మండిపడ్డారు. ప్రజల ఒత్తిడి పెరుగుతుండటంతో శాంతియుత నిరసనను ఫాసిస్ట్ ధోరణిలో అణిచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని ఆరోపించారు. జులై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానుండగా అంతకంటే ముందుగానే ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్ చేసింది.



### వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించిందని చెప్పిన డాక్టర్లు

శనివారం ఉదయం 7.40 గంటలకు సోనమ్ వాంగ్‌చుక్‌ను సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలోని ఎవీవీజ విభాగానికి తరలించారు దిల్లీ పోలీసులు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం 20 రోజుల పాటు నిరాహార దీక్ష చేసినందుకు ఆయన శరీరంలో డీహైడ్రేషన్ (నీటి శాతం తగ్గడం) సహా పొటాషియం స్థాయిలు పడిపోవడం, కీటోన్ స్థాయిలు భారీగా పెరగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ఇతర శారీరక సమస్యలు కూడా వస్తాయవి వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఐవీ ఫ్లూయిడ్స్ (సెలైన్ ఎక్కించడం) ద్వారా చికిత్స అందించాలని వైద్యులు సూచించినప్పటికీ, వాంగ్‌చుక్ మెడిసిన్, ఇతర ద్రవ పదార్థాలు గానీ తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. మరోవైపు తన అనుమతి తీసుకోకుండా తన భర్తకు ఎలాంటి ట్రీట్మెంట్ చేయొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి స్పష్టం చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. దీంతో ఆయన ప్రాణాల్ని కాపాడేందుకు చికిత్సకు సహకరించాల్సిందిగా వైద్యులు వాంగ్‌చుక్ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

### యథావిధిగా పార్లమెంట్ మార్చ్- సీజేపీ కీలక ప్రకటన

ఈ నిరసనల్ని ముందుండి నడిపిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ విద్యార్థి సంఘాలైన ᅟᅟᅟ, ᅟᅟ నేతలు పోలీసుల చర్యలపై మండిపడ్డారు. వాంగ్‌చుక్‌ను ఆస్పత్రికి తరలించినప్పటికీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్ని ఆపబోమని, పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. తానే స్వయంగా నిరాహార దీక్షను కొనసాగిస్తానని ప్రకటించారు. సోనమ్ వాంగ్‌చుక్ జులై 20న నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే మార్చ్ నిర్వహణకు సీజేపీ ఇంకా దిల్లీ పోలీసుల నుంచి అధికారికంగా అనుమతులు తీసుకోలేదని సమాచారం. ఇక ఈ ఆందోళనలకు ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ వంటి ప్రధాన విపక్షాలన్నీ మద్దతు ప్రకటించడంతో రానున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అన్నా హజారే వీడియో సందేశం

కేంద్ర ప్రభుత్వం వెంటనే సోనమ్ వాంగ్‌చుక్‌తో చర్చలు ప్రారంభించాలని సామాజిక కార్యకర్త అన్నా హజారే కోరారు. ప్రభుత్వం ఆయన సహనాన్ని పరీక్షించకూడదని, వాంగ్‌చుక్ డిమాండ్లను అంగీకరిస్తారో లేదో స్పష్టంగా చెప్పాలని సూచించారు. చర్చలు జరపడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఈ మేరకు అన్నా హజారే ఒక వీడియో సందేశం విడుదల చేశారు.

### బీజేపీ రియాక్షన్

వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించారని విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ అంశంపై బీజేపీ స్పందించింది. దిల్లీ హైకోర్ట్ ఆదేశాల మేరకే వాంగ్‌చుక్‌ను పోలీసులు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపింది. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని హైకోర్టు సూచించిన నేపథ్యంలో వైద్యుల సలహా మేరకే ఇది జరిగిందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ చెప్పారు. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మానవతా దృక్పథంతో, కోర్టు ఆదేశాల్ని పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు పార్టీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ పేర్కొన్నారు. ఇది బాధ్యతాయుతమైన చర్యేనని, దీనిని రాజకీయ వివాదంగా మార్చొద్దని స్పష్టం చేశారు.

# అమెరికా వీసా ఫ్లెక్సిబిలిటీకి చెక్

అమెరికాలో ఉన్నత చదువులు చదవాలనుకునే భారతీయ విద్యార్థుల కలలపై ట్రంప్ సర్కార్ మరోసారి భారీ దెబ్బ కొట్టింది. దశాబ్దాలుగా అంతర్జాతీయ విద్యార్థులకు ఎంతో వెసులుబాటు కల్పించిన 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' వీసా విధానాన్ని పూర్తిగా రద్దు చేసింది. ఈ మేరకు యూఎస్ హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం కొత్త ఇమిగ్రేషన్ నిబంధనల్ని అధికారికంగా ఖరారు చేసింది. దీంతో ఎఫ్1 స్టూడెంట్ వీసా, జె-1 ఎక్స్ఛేంజ్ విజిటర్లు, అలాగే విదేశీ జర్నలిస్టులకు (అమెరికాకు వెళ్లే విదేశీ మీడియా ప్రతినిధులు) ఇచ్చే ఐ వీసాల కాల పరిమితిపై గరిష్ఠంగా నాలుగేళ్ల పరిమితి విధించారు. అంటే ఈ వీసాలపై వెళ్లిన విద్యార్థులు, మీడియా ప్రతినిధులు అక్కడ నాలుగేళ్ల వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంటుంది. ఈ ఆకస్మిక నిర్ణయం అమెరికాలో చదువుకుంటున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థులు, నిపుణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నిబంధనలు 2026 సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే అమలుకు ముందు అమెరికా కాంగ్రెస్ పరిశీలన కూడా ఉంటుంది. అక్కడ దీనికి ఆమోదం లభించాల్సి ఉంటుంది.

గతంలో అమల్లో ఉన్న విధానం ప్రకారం విదేశీ విద్యార్థులకు ఈ విషయంలో కాస్త వెసులుబాటు ఉండేది. తమ కోర్సు పూర్తి చేసి నిబంధనలు పాటిస్తున్నంత కాలం ఎలాంటి ముందస్తు వీసా గడువు ముగింపు తేదీ లేకుండా అమెరికాలో చట్టబద్ధంగానే కొనసాగే అవకాశం ఉండేది. చదువు పూర్తయ్యేందుకు అదనపు సమయం పడితే, ఆయా యూనివర్సిటీలే నేరుగా స్టూడెంట్ వీసా గడువును పొడిగించే అధికారాల్ని కలిగి ఉండేవి. కానీ కొత్త నిబంధనల ప్రకారం సదరు విశ్వవిద్యాలయాల విచక్షణాధికారాల్ని పూర్తిగా రద్దు చేశారు. ఇక మీదట వీసా పొడిగింపు కావాలంటే విద్యార్థులు నేరుగా అమెరికా ఫెడరల్ ఇమిగ్రేషన్ అధికారులకే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ప్రభుత్వ నిఘా మరింత పెరుగుతుంది. ఇంకా డాక్యుమెంట్ల పరిశీలన కూడా మరింత కఠినంగా ఉండనుంది. వీసా పొడిగింపు లభించకుంటే విద్యార్థులు అమెరికా వదిలి వెళ్లి, మళ్లీ కొత్తగా దేశంలోకి వచ్చేందుకు అనుమతి పొందాల్సి ఉంటుంది.

### గ్రేస్ పీరియడ్ కుదింపు- మారుతున్న రూల్స్

కొత్త నిబంధనలు కేవలం వీసా వ్యవధికే పరిమితం కాలేదు. చదువు పూర్తయిన తర్వాత విద్యార్థులు వేరే కోర్సుల్లో చేరేందుకు లేదా అమెరికా నుంచి నిష్క్రమించేందుకు గతంలో




60 రోజుల గ్రేస్ పీరియడ్ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ సమయాన్ని కూడా 30 రోజులకు కుదించారు. అంతే కాకుండా అమెరికాలో ఒక విద్యా సంస్థ నుంచి మరో ఇన్‌స్టిట్యూషన్‌కు మారాలన్నా (కాలేజ్ ట్రాన్స్‌ఫర్), ఇంకా కోర్సులు మారాలన్నా, వీసా కేటగిరీ మార్చుకోవాలన్నా గతంలో కంటే కఠినమైన ఆంక్షల్ని తీసుకొచ్చారు. విద్యార్థి వీసాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ ప్రభుత్వం సమర్థించుకుంటోంది.

### లక్షల మంది విద్యార్థులపై ఎఫెక్ట్!

ఈ నిర్ణయంతో అమెరికాలో ఉన్న సుమారు 5 లక్షల మంది జె-1 విజిటర్లు, 37 వేల మంది ఫారెన్ జర్నలిస్టులతో పాటు ముఖ్యంగా లక్షల మంది భారతీయ విద్యార్థులు తీవ్రంగా నష్టపోనున్నారు. ప్రస్తుతం అమెరికాకు అత్యధిక సంఖ్యలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌ను పంపిస్తున్న దేశం భారతే. 2023-24 విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో దాదాపు 3.30 లక్షల మంది భారతీయ విద్యార్థులు అమెరికాలో చేరారు. కొత్త నిబంధనలు వీరందరిపై తీవ్రంగా ప్రభావం చూపిస్తాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది అమెరికా వీసా విధానాల్లో మరో కీలక మార్పుగా భావిస్తున్నారు. కొవిడ్ సమయంలో కూడా ఆన్‌లైన్ క్లాస్‌లు మాత్రమే ఉంటే విదేశీ విద్యార్థులు దేశం విడిచి వెళ్లాలన్న నిర్ణయాన్ని భారత్ సహా పలు దేశాల అభ్యంతరాల తర్వాత అమెరికా వెనక్కి తగ్గింది. 2025లో విద్యార్థి వీసా ఇంటర్వ్యూల తాత్కాలిక నిలిపివేత సమయంలో కూడా భారత్ దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చి ఆ నిర్ణయాల్ని వెనక్కి తీసుకునేలా చేసింది. మరి ఇప్పుడు కూడా భారత ప్రభుత్వం ఏం చేస్తుందా అని అంతా ఎదురుచూస్తున్నారు.

### రంగంలోకి భారత విదేశాంగ శాఖ

అమెరికా వీసా నిబంధనల్లో వచ్చిన ఈ మార్పులపై భారత విదేశాంగ శాఖ (వీజూూ) స్పందించింది. వీసా, ఇమిగ్రేషన్ అంశాలు ఏ దేశానికైనా సార్వభౌమ అధికారాలని, అయితే తమ పౌరుల ప్రయోజనాల్ని కాపాడేందుకు వాషింగ్టన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారతీయ విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల్ని వీలైనంత వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## 'సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య ప్రజాస్వామ్యానికే మచ్చ'

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సాగుతున్న శాంతియుత నిరసనలపై దిల్లీ పోలీస్ చర్యను విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ విషయంలో మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఈ ఘటన ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై మరో నల్లమచ్చగా నిలిచిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. "ఈ నియంతృత్వ ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టలేదు. గంగానది సంరక్షణ కోసం కోసం 111 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్ అయినా, హరియాణాకు చెందిన ఒలింపిక్ రెజ్లర్ అయినా, మనకు అన్నం పెట్టే రైతులు, దళితులు, ఆదివాసీలు, పేపర్ లీక్ వ్యవహారంలో బలైపోయిన పిల్లలు ఇలా ఎవరినీ వదలలేదు. వారి దృష్టిలో, గొంతు ఎత్తే ప్రతి ఒక్కరూ దేశద్రోహి లేదా పరాన్నజీవి. కోటా, డెహ్రాదూన్? నుంచి విద్యార్థుల గళం అనే పిలుపు మొదలైంది. అది కచ్చితంగా దిల్లీ గడపను తాకుతుంది." మరోవైపు, శాంతియుత నిరసనలను ప్రజాస్వామ్య హక్కుగా చూడకుండా, అణచివేయాల్సిన శాంతిభద్రతల సమస్యగా ప్రభుత్వం భావిస్తోందని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు. 'ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే, శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును మన రాజ్యాంగం కల్పిస్తోంది. కానీ నేడు, కేంద్ర హోం శాఖ వైఖరిని గమనిస్తుంటే, ఆ సంస్థ సరిగ్గా ఈ రాజ్యాంగ హక్కునే లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. దిల్లీ పోలీసులు నేరుగా హోం శాఖకు నివేదిస్తారు. పైగా, ఇదివరకే ఆ శాఖ దిల్లీకి కొత్త పోలీస్ కమిషనర్‌ను నియమించింది. అయితే, ఆ అమానుష చర్యే కమిషనర్ మొదటి సందేశం అయితే, రాజ్యాంగపరమైన బాధ్యత కంటే అధికారానికే ఆయన ఎక్కువ విధేయత చూపిస్తున్నారని అది స్పష్టం చేస్తోంది' అని పవన్ ఖేడా అన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

అమర్‌నాథ్ యాత్రపై బిగ్ అప్డేట్. ప్రతికూల వాతావరణం కారణంగా యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జమ్ము కశ్మీర్ అధికారులు శనివారం ప్రకటించారు. భారత వాతావరణ శాఖ నుంచి ప్రతికూల వాతావరణ సూచనలు అందడంతో యాత్రికుల భద్రత దృష్ట్యా ఆదివారం (జులై 19) నుంచి యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు చెప్పారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు భక్తులు యాత్ర చేపట్టకుండా అధికారులకు సహకరించాలని కోరారు. "భారత వాతావరణ శాఖ జారీ చేసిన ప్రతికూల వాతావరణ సూచనను దృష్టిలో ఉంచుకుని, యాత్రికుల భద్రత, శ్రేయస్సు దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యగా పహల్గామ్, బల్తాల్ మార్గాల ద్వారా సాగే శ్రీ అమర్‌నాథ్ యాత్రను 19-07- 2026 నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం. వాతావరణ పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష జరిపిన తర్వాత ఈ మార్గం నుంచి యాత్ర పునఃప్రారంభం గురించి వివరాలు త్వరలో తెలియజేస్తాం" అని కశ్మీర్ డివిజనల్ కమిషనర్ అన్షుల్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి బల్తాల్, నున్వాన్/చందన్‌వారి బేస్ క్యాంపుల నుంచి యాత్రికులు ముందుకు వెళ్లడానికి అనుమతి ఉండదని గార్గ్ పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అమర్‌నాథ్ యాత్రలో ఇప్పటివరకు 3.76 లక్షల మందికి పైగా యాత్రికులు అమర్‌నాథ్ లింగాన్ని దర్శించుకున్నారు.

కాగా, యాత్ర సాగే బల్తాల్ బేస్ క్యాంప్, పరిసర ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉంటాయని ఐఎండీ సూచించింది. జులై 19 నుంచి 23 వరకు జమ్ము కశ్మీర్ వ్యాప్తంగా మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెప్పారు. అయితే ఈసారి జులై 02న యాత్ర ప్రారంభమైంది. ఇది 57 రోజులు సాగి ఆగస్టు 28న ముగియాల్సి ఉంది.

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రామోల్ ప్రాంతంలోని ఆర్ఏఎఫ్ (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్) శిబిరం వెనుక మెహమద్‌పురాలో నడుస్తున్న అక్రమ బాణాసంచా ఫ్యాక్టరీలో మంటలు చెలరేగడంతో 9 మంది మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి, గుజరాత్ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, శనివారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఫ్యాక్టరీ లోపల భారీ శబ్దంతో పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. పేలుడు సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని వస్త్రాల్ ఆర్ఏఎఫ్ శిబిరానికి చెందిన జవాన్లు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులు, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అగ్నిమాపక సిబ్బంది కూడా వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే ప్రమాద జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 12 నుంచి 15 మంది పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గాయపడిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులతో పాటు చిన్నారులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితుల పూర్తి వివరాలు, వారి కుటుంబ సభ్యుల సమాచారం సేకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### లైసెన్స్ రద్దయినా కొనసాగిన ఫ్యాక్టరీ

సెక్టార్-2 జాయింట్ పోలీస్ కమిషనర్ జయపాల్ సింగ్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం, మెహుల్ దోడియా అనే వ్యక్తి ఈ బాణాసంచా ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. గతంలోనే అతని లైసెన్స్ రద్దు అయినప్పటికీ అక్రమంగా ఫ్యాక్టరీ కొనసాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనపై రామోల్ పోలీస్ స్టేషన్‌లో హత్యతో పాటు పేలుడు పదార్థాల చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్వాహకుడు మెహుల్ దోడియాతో పాటు మరో ముగ్గురు నుంచి నలుగురిని నిందితులుగా చేర్చారు.

### ప్రధాని, సీఎం దిగ్భ్రాంతి

ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గుజరాత్ ముఖ్యమంత్రి కూడా ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేస్తూ, బాధితులకు అవసరమైన అన్ని వైద్య, సహాయక చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### పాఠశాల వ్యాన్‌ను ఢీకొట్టిన రైలు

జులై 17న బంగాల్?లో ఓ ప్రమాదం జరిగింది. లెవల్ క్రాసింగ్ వద్ద గేట్‌మెన్ నిర్లక్ష్యం కారణంగా స్కూల్ వ్యాన్?ను రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వ్యాన్ నుజ్జునుజ్జయింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల గేటు మూసుకోకపోవడం, ఈ విషయాన్ని అక్కడి గేట్‌మెన్ గమనించకపోవడంతో లోకల్ రైల్ వేగంగా వచ్చి ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమయంలో వ్యాన్?లో 13 మంది విద్యార్థులు ఉన్నారు. హౌరా డివిజన్‌లోని అజిమ్‌గంజ్-కట్వా సెక్షన్‌లో ఉన్న గోవింద్‌పుర్ రైల్వే గేటు వద్ద ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం..




భారత అంతరిక్ష రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' ఆర్బిటాల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో వాణిజ్యపరంగా సొంతంగా ఆర్బిటాల్ రాకెట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించిన అతికొన్ని దేశాల సరసన భారత్ నిలిచింది. 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

### 'విక్రమ్-1' ప్రత్యేకతలు

దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3ఐ-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది.

ఈ తొలి ప్రయోగంలో గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్' ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి. ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలైన పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా వారు ఈ సంస్థను ప్రారంభించారు. 2022లో 'విక్రమ్-ఎస్' అనే సబ్-ఆర్బిటాల్ రాకెట్‌ను ప్రయోగించి, అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన తొలి భారతీయ ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ ఇప్పటికే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తాజా విజయంతో భారత అంతరిక్ష యానంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఒక కీలక శక్తిగా నిలిచింది.

# మహిళల మద్దతుతోనే ప్రజా ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

పారిశ్రామికవేత్తలు భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల మద్దతుతోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో త్వరలోనే ఇందిరా మహిళా శక్తి భవనాలను ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మిస్తున్నామన్నారు. శిల్పారామం వద్ద సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి బజార్ నిర్వహించడానికి కేటాయించామని, అక్కడ 150కి పైగా దుకాణాలు విజయవంతంగా నడుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

**ఫార్చ్యూన్-500 తీసుకురావాలన్నదే లక్ష్యం**

ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి అందులో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోని ఇండస్ట్రియల్ పార్క్ విజయవంతమైనందున, మరొక ఇండస్ట్రియల్ పార్క్?ను మహిళా సాధికారత కోసం అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన దేశాల్లోనే ఆర్థిక వృద్ధి, జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



రాష్ట్రంలో మహిళ పొదుపు సంఘాలు సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తున్నాయన్న రేవంత్ రెడ్డి, సుమారు 67 లక్షల సంఘాలున్నాయని వాటికి రూ.16 వేల కోట్ల రుణాలు అందాయని చెప్పారు. తెలంగాణ మహిళలు పెట్రోల్ బంకులను కూడా నిర్వహిస్తూ, కార్పొరేట్ దిగ్గజాలతో పోటీ పడుతున్నారని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయడమే కాదని, ఆర్టీసీకి వెయ్యి బస్సులకు యజమానులై అద్దెకు నడిపిస్తున్నారన్నారు.

**మహిళా సంఘాలకు ప్రోత్సాహం**

మహిళా సంఘాల ఆధ్వర్యంలో వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 27వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా బృందాలకు అప్పగించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల 50 వేల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు కుట్టే బాధ్యతను ఎస్?హెచ్?జీ బృందాలకు అప్పగించి, ఒక్కో యూనిఫారానికి 75 రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల కోసం 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేశామన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను అమెజాన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విక్రయించే దిశగా పనిచేస్తున్నామని సీఎం వివరించారు.

**వ్యాపారాల్లో రాణిస్తున్న వారికి అవార్డులివ్వాలి**

వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళా సంఘాలకు ఫిక్కీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా అవార్డులు ఇచ్చి గౌరవించుకునే ఆనవాయితీ తీసుకురావాలని సీఎం సూచించారు. వికసిత్ భారత్- 2047 లక్ష్యమైన 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలో రెండున్నర శాతం జనాభా ఉన్న తెలంగాణ, దేశ జీడీపీ లో తన వాటాను 5 శాతం నుండి 10శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 కల్లా 1 ట్రిలియన్, 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వివరించారు. ఈ దేశానికి మహిళలను అత్యంత ఉన్నత స్థానాల్లో ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు, జడ్జిలు, గవర్నర్?లుగా మహిళలను కాంగ్రెస్ ప్రోత్సహించిందన్నారు.

# సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గతంలో నమోదైన వర్షపాతం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాల పాటు రాష్ట్రానికి అనుకూలమైన వర్షపాతం నమోదై రిజర్వాయర్లు సమృద్ధిగా నిండాయని, సాగు, తాగునీటి అవసరాలు సాఫీగా నెరవేరాయని తెలిపారు. అయితే ప్రస్తుత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు. నిపుణులు సూచిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

**ముందస్తు నీటి నిర్వహణపై దృష్టి**

వర్షాభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ప్రత్యామ్నాయ కార్యాచరణ



ప్రణాళికలను అమలు చేస్తున్నాయని చెప్పారు. రిజర్వాయర్ల నిర్వహణలో రియల్‌టైమ్ డేటా వినియోగం, శాస్త్రీయ నిర్ణయాలు, శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.

**పాలనకు ఇదే అసలైన పరీక్ష**

వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల నుంచి రైతులను రక్షించగలగడమే ప్రభుత్వాల అసలైన పరీక్ష అని మంత్రి పేర్కొన్నారు. వాతావరణ మార్పులు జలవనరులపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది ప్రశ్న కాదని, ఆ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు ఎంత వేగంగా మారుతున్నాయన్నదే అసలు సవాలని వ్యాఖ్యానించారు.

**తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నీరే పునాది**

నీటిని కేవలం పంపిణీ చేసే వనరుగా కాకుండా, ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా చూడాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నీటి నిర్వహణలో లోపాలు ఏర్పడితే వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**హైదరాబాద్‌కు దీర్ఘకాలిక తాగునీటి భద్రత**

హైదరాబాద్ నగరానికి గోదావరి, కృష్ణా నదుల నుంచి తాగునీటిని అందించే దీర్ఘకాలిక ప్రణాళికలను గత ప్రభుత్వాలు అమలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఒకప్పుడు 50 నుంచి 100 అడుగుల లోతులో లభించిన భూగర్భ జలం, ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతుకు చేరుకుందని చెప్పారు. వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా భారీ స్థాయిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పెరుగుతున్న కాంక్రీటీకరణ వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణ తగ్గిపోవడంతో వర్షపు నీటి సంరక్షణ అత్యవసరమైందన్నారు. హైదరాబాద్‌లో చెరువులు, నీటి వనరులు, సహజ కాలువలను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా హైడ్రా (న్ణ=ూ) వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గతంలో జరిగిన ఆక్రమణల వల్ల నగరంలో వరద ముప్పు పెరిగిందని, ప్రస్తుతం చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, సహజ డ్రైనేజీ వ్యవస్థల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఆ జిల్లాకు బుల్లెట్ ట్రైన్ రానట్లేనా
# శివారు పల్లె వాసుల్లో గుబులు!

**వికారాబాద్ వాసుల ఆశలపై నీళ్లు**

**వారం రోజులుగా బుల్లెట్ రైలు మార్గంపై ప్రాథమిక కసరత్తు**

**జిల్లా వాసులు లోలోపల సంబురపడుతున్నా అధికారుల తీరు మరోలా**

వికారాబాద్ జిల్లా వాసుల ఆశలు ఆవిరయ్యేలా కనిపిస్తున్నాయి. బుల్లెట్ రైలు ఈ జిల్లా మీదుగా రావడం లేదన్న సంకేతాలు అందడంతో నిరాశే మిగుల్చుతుంది. మొయినాబాద్?, చేవెళ్ల, తాండూరు మీదుగా రైలు ముంబయి వెళ్తుందని మొదట ఊహాగానాలొచ్చాయి. కానీ తాజా ప్రతిపాదనలు చూస్తుంటే వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. వారం రోజులుగా బుల్లెట్ రైలు మార్గంపై ప్రాథమిక కసరత్తు సాగుతోంది. మొయినాబాద్‌లో సర్వే పనులు ఊపందుకున్నాయి. హైదరాబాద్?లోని సర్వే ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉపగ్రహ ఫొటో ఆధారంగా భూమి ఎత్తుపల్లాలను నిపుణులు అంచనా వేస్తున్నారు. గురువారం సాయంత్రానికి పెద్దమంగళారం వరకు పనులు పూర్తి చేశారు. అక్కడ తాత్కాలిక హద్దులు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాది నుంచి వచ్చిన ప్రత్యేక బృందం పనుల్లో నిమగ్నమైంది. బుల్లెట్? ట్రైన్? వస్తుందని వికారాబాద్? జిల్లా వాసులు లోలోపల సంబరపడుతున్నా, అధికారుల తీరు మరోలా ఉంది. భూ సేకరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. తాండూరు రెవెన్యూ అధికారులు సైతం ఇదే విషయం చెబుతున్నారు.

**ప్రతిపాదనలు మారాయా?**

సర్వే పనులు చేస్తున్న ఓ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైల్వేమార్గంపై నిర్ణయానికి రాలేదన్నారు. ప్రస్తుతం నిర్వహించే సర్వేలో కేవలం మొయినాబాద్? నుంచి ఓఆర్?ఆర్? మీదుగా ఫ్యూచర్? సిటీ వరకు మాత్రమే. అక్కడి నుంచి శంషాబాద్? తదితర ప్రాంతాలే ఉన్నాయని వికారాబాద్?, తాండూరు లేవన్నారు. దీనిపై ఇప్పుడే ఏమీ చెప్పలేమని స్పష్టం చేశారు.

**ఆ జిల్లా వారికి నిరాశేనా?**

హైదరాబాద్ బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు



మీదుగా రైళ్లు ముంబయికి వెళ్తున్నాయి. కొడంగల్?, వికారాబాద్?, తాండూరు వాసులు ఉపాధి కోసం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రోజూ 4 రైళ్లు నడుస్తున్నాయి. ఆదివారం, శుక్రవారం మినహా మిగతా రోజుల్లో ఒకటి అదనంగా నడుస్తోంది. వికారాబాద్ నుంచి వెళ్లేవారికి జనరల్ బోగీలో దాదాపు రూ.413-450, రిజర్వేషన్ కేటగిరీలో రూ.1200-2500 వరకు ఛార్జీలుంటాయి. వికారాబాద్ నుంచి ముంబయికి 10-15 గంటల సమయం పడుతుంది. చేవెళ్ల నుంచి పూడూరు వరకు తండాల వారు రైలు ఎక్కేందుకు వికారాబాద్‌కు, కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, పరిగి వారు తాండూరుకు వెళ్లి ముంబయి చేరుకుంటారు. ఇక హైస్పీడ్? రైల్లో కేవలం మూడు గంటల్లో చేరుకునే వీలుండేది. ఆశలు తీరేలా లేవని అంటున్నారు.

**నాలుగు వరుసల్లో నిర్మాణం**

ప్రస్తుతం మార్కింగ్ ఇస్తున్న బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మించనున్నారని సమాచారం. ఇందుకోసం సుమారుగా 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం కనిపిస్తోంది. ఆయా మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే ఉండటం గమనార్హం. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే భూములు కోల్పోయే రైతులకు ఏమేర పరిహారం అందుతుందన్న దానిపై స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్? ట్రైన్? మార్గానికి ఇరువైపులా సర్వీసు దారులను కూడా అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. శంషాబాద్? మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.

**10 రోజులుగా మార్కింగ్ వేస్తున్న రైల్వే యంత్రాంగం**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న 7 బుల్లెట్ రైళ్లలో తెలంగాణకు మూడు రూట్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో భాగంగానే శంషాబాద్?-ముంబయి, హైదరాబాద్ -అమరావతి-చెన్నై, హైదరాబాద్?-బెంగళూరు కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్?గూడ వద్ద మొదలై మొయినాబాద్?, చేవెళ్ల, వికారాబాద్? మీదుగా కారిడార్‌ను నిర్మించనున్నారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం మార్కింగ్‌లు వేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ, సుల్తాన్‌పల్లి, కేబీదొడ్డి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్, సురంగల్, కేతిరెడ్డిపల్లి కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. ఎలాంటి వంకరలు లేకుండా ప్రతి 5కి.మీ ఒక చోట మార్కింగ్? వేస్తున్నారు. ఈ మార్కింగ్?లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను

-మొదటిపేజీ తరువాయి

మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చామని సీఎం వెల్లడించారు. అందెశ్రీ తనకు ఆత్మ బంధువన్న సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీ జయంతి సందర్భంగా ఆయన స్మృతి వనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. తెలంగాణ సమాజానికి ప్రముఖ కవిగా, గాయకుడిగా అందెశ్రీ సుపరిచితులని, అందెశ్రీ జయంతి కార్యక్రమానికి వారి కుటుంబసభ్యులను ఆహ్వానించామని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. అందెశ్రీ సమాధి వద్ద సీఎం, మంత్రులు నివాళులర్పించారు.

"కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. నిజాంరాజును మించిన ధనవంతులుగా మీరు ఎలా మారారు?. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా?. నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. నిజాం వారసులకే ఇప్పుడు దిక్కులేదు. ఇక నీ కుటుంబం ఎంత?. గుర్తుపెట్టుకోండి మీ కుటుంబం బిచ్చమెత్తుకుని బతకాల్సి వస్తుంది. చర్చకు రమ్మంటే రారు. ఇంట్లో పడుకుంటారు. తెలంగాణను దోచుకోవాలని చూస్తే అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడు"

**అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది**

అందెశ్రీ తెలంగాణ ఉద్యమకారుడిగా అందరికీ పరిచయమని, అందెశ్రీని తన కుటుంబసభ్యుడిగా, పెద్దన్నగా భావించానని సీఎం తెలిపారు. గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని కొనియాడారు. అందెశ్రీ, గద్దరన్న లాంటి వారితో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని, అందెశ్రీ, గద్దర్‌ను అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందని, గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు ముందు ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు.

**ఆ కుటుంబాలను ఆదుకున్నాం**

ప్రత్యేక తెలంగాణ సాధనకు ఎందరో ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ దొరలకు కనీసం చిన్న గీతైన పడిందా? ప్రాణత్యాగం చేసి తెలంగాణను తెచ్చిన వారి కుటుంబాలను ఆదుకున్నావా? అని నిలదీశారు. ఎందరు ఉద్యమకారులను గౌరవించామో లెక్క తీయలాని కోరారు. విప్లవాలకు అంకితం చేసిన 9 కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకున్నామని హామీ ఇచ్చారు.

"16 ఏళ్ల తర్వాత మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం"

## కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్' రాయాలి

-మొదటిపేజీ తరువాయి

కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రచారానికే పరిమితమైందని మండిపడ్డారు. సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'లో కేటీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ మోసం చేసిన సరూర్‌నగర్‌లోనే 'యువ సంగ్రామ సభ' నిర్వహించాం. 38 నెలల క్రితం కాంగ్రెస్ మాటలు నమ్మి యువత దగా పడింది. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు. అది చిత్తు కాగితంగా మారింది. ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తా. ఇదే నా సవాల్. వాస్తవానికి 10 వేల ఉద్యోగాలు కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. నిరుద్యోగుల సమస్యలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా?. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రచారానికే పరిమితమైంది. రేవంత్ ప్రభుత్వం క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తోంది. గత ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలకూ తమదే ఘనతగా చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ భృతి, స్కూటీల పంపిణీ వంటి హామీలు అమలు కాకపోగా, లూటిఫికేషన్ మాత్రమే జరుగుతోందని ఎద్దేవా చేశారు. ఢిల్లీ నుంచి గాంధీలు, గాంధీ భవన్ నుంచి గాడ్సేలు వచ్చారు. రాష్ట్రంలో ఉన్మాద పర్వం నడుస్తోంది. పాత కేటుగాళ్ళు, కొత్త డూప్లికేట్ గాళ్ళు యువతను మోసం చేశారు. మోసం చేసిన వాళ్లను ఏమని అందాం. 60 ఏళ్ళు నెత్తురు రుచి మరిగిన కాంగ్రెస్ మాటలు నమ్మాం. అందరి కాళ్లు మొక్కి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. రేవంత్ రెడ్డి భాషలో బెల్ట్ ట్రీట్మెంట్ ఇద్దామా? లాగులో తొండలు విడుద్దామా?. యువతతో పెట్టుకుంటే పుట్ట గతులు ఉండవు. కాంగ్రెస్ పార్టీకి డెత్ డిక్లరేషన్ రాయాలి. రాహుల్ గాంధీ జేబులు రేవంత్ రెడ్డి నింపుతున్నారు. అన్నదమ్ముళ్ల అల్మారాలు నింపుతున్నారు. తెలంగాణ విద్యార్థుల గుండెల్లో బుల్లెట్లు దింపింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ రక్త పిశాచి. రక్తం పంట పొలాల్లో చల్లాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ. 50 లక్షలతో అడ్డంగా రేవంత్ రెడ్డి దొరికారు. క్రెడిట్ చోరీ చేయడానికి సిగ్గు అనిపించడం లేదా?. అబద్ధాలు చెప్పడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వాలి. ఓటుకు నోటు దొంగ కుర్చీలో కూర్చున్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి బిస్కెట్లు తిని మనకు బిస్కెట్లు వేసి పోయారు' అంటూ సెటైర్లు వేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని నిరసన తెలిపితే బూతులు తిడుతున్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావమంటావా?. ఉద్యోగాలు ఎందుకు ఇ?వ్వరు.. మీ అయ్య జాగీరా?. ప్రజలు హామీలపై ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడుతున్నారు. నమ్మించి మోసం చేయడంలో రేవంత్ పీహెచ్‌డీ చేశారు. తెలంగాణలో భూములు, బూడిద, ఇసుక లూటిఫికేషన్ జరుగుతోంది. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతి పెద్ద మోసం. బీఆర్ఎస్ కట్టిన ఫ్లైఓవర్లకు రేవంత్ సున్నాలు దిద్దుతున్నారు. మనం తెచ్చిన కంపెనీలకు రేవంత్ రిబ్బన్ కటింగ్ చేస్తున్నాడు. బడేభాయ్ రెండు కోట్లు, చోటా భాయ్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నేను రాజు నేను హిట్లర్ అంటూ బట్లర్ మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అధికార పీఠం.. నిరుద్యోగులకు బలిపీఠం' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆహార కల్తీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
## అధికారులకు కీలక ఆదేశాలు

ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాలు కల్తీమయం కావడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై ఎంసీహెచ్‌ఆర్డీలో రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.


**ఆహార పదార్థాల కల్తీపై సీఎం సమీక్ష**

ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. మార్కెట్?లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలతో అమ్ముతున్నారని, అయితే అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారుల సీఎం ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆహార కల్తీకి సంబంధించి సమాచార సేకరణకు విజిల్ బ్లోయర్లను నియమించాలని, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సి.వి.ఆనంద్, సీఎం సలహాదారు రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఎన్.శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హెచ్?ఫాస్ట్ దాడులు : కొంతమంది అక్రమార్కులు ఆహార పదార్థాలను యథేచ్ఛగా కల్తీ చేస్తే సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో జనం ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో హెచ్?ఫాస్ట్ చర్యలు చేపట్టింది.

మన తొలివెలుగు

# బ్రాండ్ భారత్

కాంగ్రెస్ నిర్మించిన వ్యవస్థలు కేవలం ఒక దేశాన్ని నడిపితే.. బీజేపీ సృష్టిస్తున్న సంస్కరణలు ఒక అజేయమైన గ్లోబల్ బ్రాండ్‌ను ఆవిష్కరిస్తున్నాయి. వందేళ్ల తర్వాత దేశ చరిత్రను తిరగేస్తే.. కనిపించేది పాత పరిపాలనా పుటలు కాదు, సరికొత్తగా ప్రపంచాన్ని శాసిస్తున్న బ్రాండ్ భారత్ విశ్వరూపం!"బీజేపీ బ్రాండ్ ఆవిష్కృతమవుతోంది. అయితే ఈ బ్రాండ్ మత రాజకీయాలు లేదా హిందూత్వ రాజకీయాలు లేకపోతే ఆ పార్టీ భావజాలంతో సంబంధం ఉన్నది కాదు. ఓ కొత్త భారత దేశాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరించబోతున్నారు. అందుకే ఈ పార్లమెంట్ సమావేశాలే సాక్ష్యం కానున్నాయి. నిన్నటివరకు కేవలం సదస్సులకో, మేధోమథనాలకో లేదా కేవలం రాజకీయ పార్టీల మేనిఫెస్టోలకో పరిమితమైన ఊహాజనిత సంస్కరణలు.. ఇప్పుడు ఆ ఊహల పరిధిని దాటి పార్లమెంట్ గడప తొక్కి చట్టరూపం దాల్చబోతున్నాయి. దేశ భవిష్యత్తును, భౌగోళిక–రాజకీయ స్వరూపాన్ని సమూలంగా మార్చేయగల సంచలన రాజ్యాంగ సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా పార్లమెంట్‌లో ప్రవేశపెడుతోంది. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన వ్యవస్థాగత మార్పులకు తావులేకుండా, కాలంచెల్లిన సంప్రదాయాలను బద్దలు కొడుతూ నవభారత నిర్మాణానికి ఈ నిర్ణయాలు పునాది వేస్తున్నాయి.మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు, నియోజకవర్గాల శాస్త్రీయ పునర్విభజన, వన్ నేషన్ ? వన్ ఎలక్షన్, ప్రధాని, సీఎంలపై అనర్హత వంటి విప్లవాత్మక అడుగులు కేవలం చట్టపరమైన సవరణలు మాత్రమే కావు; అవి దేశ పరిపాలనా ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త బ్రాండ్. నిరంతర ఎన్నికల జాతర నుంచి దేశాన్ని విముక్తం చేసి, రాజకీయ స్థిరత్వాన్ని , పారదర్శకతను జాతీయ అజెండాగా మార్చడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రస్థానం, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత శక్తివంతంగా నిలబెట్టబోతోంది. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన పరిపాలనా రంగానికి చరమగీతం పాడుతూ, కాలంచెల్లిన సంప్రదాయాల స్థానంలో నవభారత నిర్మాణానికి ఈ చరిత్రాత్మక నిర్ణయాలు అజేయమైన పునాది వేయనున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు, దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సమతుల్యత కోసం ఉద్దేశించిన 'ది డీలిమిటేషన్ బిల్లు 2026 , దేశమంతటా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా రూపొందించిన వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ వంటి అడుగులు కేవలం చట్టపరమైన మార్పులు మాత్రమే కావు. ఇవి నిరంతర ఎన్నికల జాతర, రాజకీయ అస్థిరతల నుంచి దేశాన్ని విముక్తం చేసే సరికొత్త వ్యూహాత్మక అస్త్రాలు. వీటికి తోడు, క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ లేదా శిక్ష పడితే ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా తక్షణమే పదవులు కోల్పోయేలా చట్టాల్లో తేవాలనుకుంటున్న పారదర్శక మార్పులు.. రాజకీయాల్లో జవాబుదారీతనానికి సరికొత్త అర్థాన్ని ఇస్తున్నాయి. ఈ విప్లవాత్మక సంస్కరణల సమాహారమే యావత్ భారతదేశాన్ని ఒక పటిష్టమైన, నైతికమైన ప్రగతి పథంలోకి నడిపించబోతోంది.అన్నీ అనుకుంటాం కానీ సాధ్యమేనా? అని దశాబ్దాలుగా సగటు భారతీయుడు సందేహించిన ప్రతి అసాధ్యమైన నిర్ణయాన్ని సుసాధ్యం చేసి చూపిస్తోంది ప్రస్తుత భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి.



వ్యవస్థల్లో వేళ్లూనుకుపోయిన అవినీతిని, నిర్ణయాత్మక లోపాలను నిర్మూలిస్తూ సాగుతున్న ఈ ప్రస్థానం భారత ప్రజాస్వామ్యానికే ఒక రక్షణ కవచం. అయితే, ఇక్కడ రాజకీయ వాస్తవికతను నిశితంగా పరిశీలిస్తే.. ఎన్డీఏ అనేది కేవలం సాంకేతిక భాగస్వామ్య కూటమి మాత్రమేనని స్పష్టమవుతుంది. ఈ సాహసోపేతమైన, అచంచలమైన నిర్ణయాల వెనుక ఉన్న అసలైన చోదక శక్తి, వందకు వంద శాతం రాజకీయ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీ ? అమిత్ షా ద్వయానికే దక్కుతుంది. ఈ ఇద్దరు నాయకుల అద్భుతమైన రాజకీయ సంకల్పం, జాతీయ ప్రయోజనాలే పరమావధిగా సాగించే మైండ్ గేమ్.. ప్రాంతీయ పార్టీల బ్లాక్‌మెయిలింగ్ పాలిటిక్స్‌కు, ఒత్తిళ్లకు శాశ్వతంగా తాళం వేశాయి. ఎలాంటి తొట్రుపాటు, తడబాటు లేని స్థిరత్వంతో కూడిన ఈ నయా రాజకీయం, దశాబ్దాలుగా పేరుకుపోయిన పాత ముద్రలను చెరిపేస్తూ 'బీజేపీ బ్రాండ్ భారత్'ను ఆవిష్కరిస్తోంది. ప్రాంతీయ సెంటిమెంట్ల నడుమ కూడా జాతీయ సమగ్రతను కాపాడుతూ సాగుతున్న ఈ మహా సంస్కరణల పర్వం,. ప్రాంతీయ శక్తులు ఒకవైపు ఒత్తిడి పెంచుతున్నా, వాటిని సమర్థవంతంగా సమతూకం చేస్తూ, రాజీలేని వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వందకు వంద శాతం రాజకీయ స్థిరత్వంతో, పటిష్టమైన సుదీర్ఘ వ్యూహంతో తాము అనుకున్న విధంగా దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మిత్రపక్షాలను ఎక్కడా నొప్పించకుండానే, వారితో సున్నితమైన రాజకీయ సమన్వయాన్ని పాటిస్తూనే.. తమ జాతీయ ఎజెండాను బలంగా అమలు చేయడం వీరి ప్రత్యేకత. సంకీర్ణ బంధాల పరిమితులను అధిగమించి, ఆధునిక భారతదేశ పరిపాలనపై సరికొత్త బీజేపీ బ్రాండ్ ముద్రను మోదీ–షా ద్వయం అత్యంత శక్తివంతంగా వేస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.భారతదేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టడం అనేది నివురుగప్పిన నిప్పులాంటి తేనెతుట్టెను కదిలించడమే. దేశంలో జనాభా ప్రాతిపదికన స్థానాలను పెంచాల్సి వచ్చిన ప్రతిసారీ ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చాయి. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడిన తమకు సీట్లు తగ్గిపోతాయని, జనాభాను నియంత్రించని ఉత్తరాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాధాన్యత పెరిగిపోతుందనే భయాందోళనలు దశాబ్దాలుగా నడుస్తున్నాయి. చాలా ప్రాంతీయ పార్టీలు ఈ అంశాన్ని ఒక సెంటిమెంట్‌గా మార్చి, జాతీయ సమగ్రతకు భంగం కలిగేలా ప్రాంతీయ విభేదాలను రగల్చడం ద్వారా స్వార్థ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశాయి. అయితే, ఈ తీవ్రమైన భౌగోళిక–రాజకీయ సంక్షోభానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన వ్యూహాత్మక 50 శాతం పెంచే మోడల్ శాశ్వత పరిష్కారాన్ని చూపింది. ఈ విప్లవాత్మక ఫార్ములా ప్రకారం ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలను 815కు పెంచబోతున్నారు. దీనివల్ల దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి కూడా ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్య తగ్గకపోగా, దక్షిణాది రాష్ట్రాల సీట్లు ప్రస్తుతం ఉన్న 129 నుండి ఏకంగా 195కు పెరుగుతాయి. అత్యంత అద్భుతమైన వ్యూహం ఏమిటంటే, సభ మొత్తం స్థానాలు పెరిగినప్పటికీ, లోక్‌సభలో ఆయా రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య శాతం ఏమాత్రం మారకుండా అలాగే కొనసాగుతుంది. ఈ చాకచక్యమైన లెక్కల సూత్రంతో ప్రాంతీయ పార్టీల ఆందోళనలకు, సెంటిమెంట్ రాజకీయాల నోళ్లకు పూర్తిగా తాళం పడింది. ఇది కూడా అన్యాయమేనంటూ కొందరు సంకుచిత రాజకీయం కోసం పైపైకి విమర్శలు గుప్పించవచ్చు గాక, కానీ అంతర్గతంగా ఏ రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లడం లేదు కాబట్టి, పార్లమెంట్‌లో ఈ బిల్లుకు ముక్తకంఠంతో మద్దతు ఇవ్వక తప్పని అనివార్య పరిస్థితి ప్రాంతీయ పార్టీలకు ఏర్పడింది. ఈ చారిత్రాత్మక డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లు కూడా చట్టసభల్లో సగభాగమైన స్త్రీ శక్తికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ భారత రాజకీయ, సామాజిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేయబోతోంది. 2029 నాటికి వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ద్వారా, ఐదేళ్ల కాల పరిమితిలో కనీసం నాలుగేళ్ల పాటు ఎటువంటి పొలిటికల్ అడ్డంకులు లేకుండా నిరంతరాయంగా పాలనపై, దీర్ఘకాలిక సంస్కరణలపై దృష్టి పెట్టే అద్భుత అవకాశం పాలకులకు లభిస్తుంది. జాతీయ , ప్రాంతీయ పార్టీల మధ్య ఓటింగ్ సరళిలో వచ్చే అసమతుల్యత వంటి కొన్ని సాంకేతిక, రాజ్యాంగపరమైన సవాళ్లు ఇందులో ఉన్నప్పటికీ, వాటన్నింటినీ చట్టబద్ధంగా అడ్రస్ చేయగల వ్యూహాత్మక చతురత ఈ ప్రభుత్వానికి ఉందని నిరూపితమైంది దీనికి తోడు, భారత రాజకీయాన్ని ప్రక్షాళన చేసే దిశగా మరో సంచలన సంస్కరణ తెరపైకి వస్తోంది.

# దగాకోరు పాలనపై దండెత్తిన యువత




పోలీసుల బెదిరింపులు, ఆంక్షలు, గృహనిర్బంధాలు అరెస్టులను ఛేదించుకుని ఉప్పెనలా హైదరాబాద్‌కు తరలిన యువతరం నినాదాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించాయి. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం సరూర్‌నగర్‌లో జరిగిన యువ సంగ్రామ సదస్సుకు నిరుద్యోగులు, విద్యార్థులు ప్రవాహంలా తరలివచ్చారు. ఎన్నికల సందర్భంగా యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తెరపై ప్రదర్శిస్తూ గణాంకాలు, సాక్ష్యాధారాలతో వివరిస్తూ సాగిన కేటీఆర్ ప్రసంగానికి విశేష స్పందన లభించింది. రేవంత్ ప్రభుత్వం యువతను వంచించిన వైనాన్ని కేటీఆర్ ఎండగట్టారు. సభలో ప్రసంగించిన యువతరం తాము అనుభవిస్తున్న కన్నీటి కష్టాలను ఏకరువు పెట్టారు. తమను దారుణంగా మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2023 మే 8న సరూర్‌నగర్ యువ సంఘర్షణ సభలో కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. ఆ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ ప్రసంగిస్తూ అధికారంలోకి రాగానే ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ఉద్యోగాలు వచ్చేంతవరకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్, ప్రైవేట్ రంగంలో 75% యువతకు రిజర్వేషన్, జిల్లాకొక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వడ్డీ లేకుండా రూ.10 లక్షల రుణం, 18 ఏండ్లు నిండిన విద్యార్థినులకు స్కూటీలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు లేదా పెన్షన్లు ఇస్తామని, విద్యాసంస్థలు నెలకొల్పుతామని 28 హామీలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లయినా వాగ్దానాలేవీ అమలుకాలేదు. ఓపిక నశించిన యువత ఆందోళన బాట పట్టారు. కాంగ్రెస్ పాలకుల కాకి లెక్కలతో విసిగి వేసారిన నిరుద్యోగులు, యువతీ యువకులు, విద్యార్థుల ఉద్యమాలతో రాష్ట్రం హోరెత్తుతున్నది. హామీలు అమలు చేయాలని కోరుతున్న వారిపై పోలీసుల లాఠీఛార్జీలు, కేసులు, అరెస్టులు, నిర్బంధాలు నిత్యకృత్యమైపోయాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా గత మార్చి 25న అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం వచ్చాక తమకు తాముగా ఇచ్చిన ఉద్యోగాలు 16,798 కాగా, మిగతా 50,785 ఉద్యోగాల నోటిఫికేషన్లు, పరీక్షలు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయినట్టు ఒప్పుకొన్నారు. కానీ ప్రభుత్వ పెద్దలు ఆ రెండింటినీ కలిపి 67,763 ఉద్యోగాలు తామే ఇచ్చినట్టు చెప్పుకోవడం నిరుద్యోగులకు ఆగ్రహం తెప్పించింది. 20వేల పోలీసు ఉద్యోగాలకు కేవలం 5వేలు మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకోవాలనుకుంటున్న ప్రభుత్వ వైఖరి పట్ల నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలో చుట్టూ సమస్యల వలయాలు ఉండేవి. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని సమస్య ఓ పక్క, ప్రభుత్వ ఆస్తుల పంపిణీలో పేచీలు, న్యాయస్థానాల్లో వివాదాలు, సవాలక్ష విభజన సమస్యలు, ప్రభుత్వాన్ని అస్థిరపరచే కుట్రలు, ఉద్యోగ నియామకాలకు కూడా ఎన్నో అవరోధాలు మరో పక్క సతమతం చేసేవి. ఉద్యోగుల విభజన పూర్తయితే కానీ ఖాళీలెన్నో తేలని పరిస్థితి కొత్తగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటైంది. 95% స్థానిక రిజర్వేషన్‌ల కల్పన కోసం రాష్ట్రపతి ఉత్తర్వుల కోసం 2018 దాకా ఎదురుచూపులు తప్పలేదు. ఆ తర్వాత కరోనా ఉపద్రవం, ఎన్నికలు. వీటన్నిటినీ అధిగమించి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2,32,308 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉద్యోగాలకు అనుమతి లభించగా 2,02,735 ఉద్యోగాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. అందులో1,60,083 ఉద్యోగాల సెలక్షన్ ప్రాసెస్ పూర్తికాగా 42,625 ప్రాసెస్‌లో ఉన్నాయి. ఒక్క తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 60,918 ఉద్యోగాలు ఉండగా 54,015 నోటిఫై చేయడం, 35,250 నియామకాలు పూర్తికాగా 18,765 ఉద్యోగ నియామకాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ 47,068, మెడికల్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ 694, డీఎస్సీ 2,047 ఇతర ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా 49,132 నియామకాలు జరిగాయి. మరో18,245 ఉద్యోగాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు లక్షల్లో వచ్చాయి. జూనియర్ అసిస్టెంట్ నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు 95% లోకల్ రిజర్వేషన్లు 2018 నుంచి అమల్లోకి వచ్చాయి. 33 జిల్లాలు, ఏడు జోన్లు, రెండు మల్టీజోన్లతో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు మారుమూల గ్రామాల వరకు విస్తరించాయి. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో తెలంగాణ అస్తిత్వ జెండా సగర్వంగా రెపరెపలాడింది. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరాక రెండున్నరేండ్లలో యువతకు అడుగడుగునా అవరోధాలే ఎదురవుతున్నాయి. అందులో ఒకటి ఫీజు రీయింబర్స్‌మెంట్. ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోయింది. లబ్ధిదారులైన లక్షలాది మంది విద్యార్థులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. పేద, దళిత, బహుజన విద్యార్థులకు ఫీజులు కట్టలేని నిస్సహాయత. సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి అందడంలేదు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ సహా ఇతరత్రా వచ్చిన ఉద్యోగావకాశాలు కండ్ల ముందే చేజారి పోతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుకుపోయిన ఫలితంగా సంబంధిత కళాశాలలు సంక్షోభంలో ఇరుక్కున్నాయి. చెల్లింపులకు న్యాయస్థానం ఇచ్చిన తుది గడువు ఆగస్టు 15 సమీపిస్తున్నది. అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. మొక్కుబడిగా ప్రభుత్వం వాయిదాల ప్రకారం చెల్లిస్తానంటున్నది. ఆ లెక్కన ఇప్పుడు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తవడానికి ఎంతకాలం పడుతుందో అంతుపట్టడం లేదు. ఇది ఇలా ఉండగా రాష్ట్రం చెల్లించాల్సిన వాటా కుంటుపడటంతో కేంద్రం ఇచ్చే ఎస్సీ, ఎస్టీ స్కాలర్‌షిప్‌లు కూడా డోలాయమానంలో పడ్డాయి. ఎన్నికలప్పుడు కాలికి బలపం కట్టుకుని కోచింగ్ సెంటర్ల అడ్డాలకు, లైబ్రరీలకు చక్కర్లు కొట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఈ రెండున్నరేండ్లల్లో వాటి దారిదాపుల్లోకే రాలేదు. యూత్ డిక్లరేషన్ ప్రకటించిన ప్రియాంక గాంధీ, నాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు నిరుద్యోగుల ఎదుట నిలిచే ధైర్యం చాలక ముఖం చాటేస్తున్నారు. జాబ్ క్యాలెండర్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం జరుగుతున్న ఆందోళనలతో అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్, ధర్నాచౌక్‌లు అట్టుడుకుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం కండ్లు తెరిచి యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. లేకపోతే ప్రజాక్షేత్రంలో వారి ఆగ్రహం చవిచూడక తప్పదు. ఆరు దశాబ్దాల తెలంగాణ చరిత్రను సింహావలోకనం చేస్తే నిరుద్యోగుల గుండెల నుంచి ఉద్భవించిన ఎన్నో ఉద్యమాలు సమాజ గతిని మార్చాయి. తెలంగాణ అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాట విత్తనాలు ముందుగా అంకురించింది అక్కడే. యూత్ డిక్లరేషన్ హామీల విషయంలో పాలకులు చెప్పినమాట ప్రకారం వెంటనే చర్యలు ఆచరణలో చూపెట్టాలి. లేకపోతే మరిన్ని పోరాటాల సెగలను ఎదుర్కోకతప్పదు.


# మల్టీ సైటెడ్ ప్రాజెక్టు కాళేశ్వరం

కాళేశ్వరం కూలింది అని పర్ పర్ అంటున్నవాళ్లు ఈ వ్యాసానికి పెట్టిన టైటిల్ ఒకటికి రెండుసార్లు చదువుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తూ, దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం క్షణికానందం కలిగించవచ్చు. కానీ ఇది చదివితే వారి కండ్లు కొంతైనా తెరుచుకుంటాయి. ప్రాజెక్ట్ అంటే నాగార్జునసాగర్, శ్రీశైలం, పోలవరం వంటివి ఒకేచోట నిర్మితమై ఉన్నాయని ఊహించే వారికి, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఎక్కడ ఉన్నదని అర్థం చేసుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ సందేహాన్ని నివృత్తి చేసుకోవాలంటే ఒక చిన్న చిట్కా పాటించవచ్చు.

'నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎక్కడుందని గూగుల్ మ్యాప్‌ను అడిగితే లొకేషన్ చూపిస్తుంది. అదే గూగుల్‌ను అడిగితే నాగార్జునసాగర్ ఆనకట్టను కృష్ణానదిపై తెలంగాణలోని నల్గొండ జిల్లా, ఏపీలోని పల్నాడు జిల్లాల సరిహద్దులో నిర్మించారు' అని చెప్తుంది. అలాగే పోలవరం ప్రాజెక్ట్, ధవళేశ్వరం ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు ఎక్కడున్నాయో స్పష్టంగా చూపిస్తుంది, చెప్తుంది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడుందని గూగుల్‌ను అడిగితే ముక్తేశ్వర ఆలయం ఉన్న కాళేశ్వరం అనే గ్రామాన్ని చూపిస్తుంది. అదేమిటి.. కాళేశ్వరం అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టులాగా కాదా? లేదా విజయవాడ సమీపంలోని ప్రకాశం బరాజ్ లాంటిది కాదా? అనే అనుమానం వస్తుంది. అది అనుమానం ఎంతమాత్రం కాదు, అంతకంటే ముఖ్యంగా, అబద్ధం అసలే కాదు. ఎందుకంటే కాళేశ్వరం ఒక మల్టీ–సైటెడ్ ప్రాజెక్టు.

అంటే.. మరి కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం ఏమిటి? అనే పశ్న వస్తుంది. దీనిని తెలుసుకోవాలంటే, మేడిగడ్డ బరాజ్ గురించి తెలుసుకోవాలి. ప్రస్తుతం చర్చ జరుగుతున్నది కాళేశ్వరం ఆలయానికి సమీపంలో గోదావరి మీద నిర్మించిన మేడిగడ్డ బరాజ్ గురించే. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో మేడిగడ్డ బరాజ్ అంతర్భాగం. ఇది గోదావరి నదిపై 1.6 కి.మీ పొడవుతో నిర్మితమైంది. 85 గేట్లు, 8 బ్లాక్‌లతో కూడినది. ఇప్పుడు జరుగుతున్న రాజకీయ చర్చ అంతా ఈ బరాజ్‌లోని ఒక బ్లాకులోని రెండు పిల్లర్ల దగ్గర ఏర్పడిన సమస్య గురించి. అంతేగానీ మొత్తం మేడిగడ్డ బరాజ్ మీద కాదు. అంతకన్నా ముఖ్యంగా కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టు మీద కాదు. కానీ ప్రచారం మాత్రం మొత్తం కాళేశ్వరం కూలిపోయిందని. ఇంతకన్నా విషప్రచారం ఇంకొకటి ఉండదు.

కాళేశ్వరం ప్రాజెక్టు ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యానికి అద్భుతమైన నిదర్శనం. ఈ ప్రాజెక్టు భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణలో ఉండటం గర్వకారణం. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇది




ప్రపంచంలోనే అత్యంత తక్కువ సమయంలో నిర్మితమైన ప్రాజెక్టు. కాళేశ్వరం కుంగింది అని చెప్పేవారు వాస్తవానికి మేడిగడ్డలోని 85 గేట్లలో కేవలం మూడు గేట్లలోనే సమస్యను సూచిస్తున్నారు. దీనిని అర్థం చేసుకోవడానికి ఒక ఉదాహరణ తీసుకుందాం. ఒక ఊరిలో కష్టపడి పనిచేసే రైతు ఉన్నాడు. అతను తన భూమిని సాగుచేయడానికి ఎన్నో ప్రయత్నాల తర్వాత నాలుగు బోరు బావులు తవ్వి, వాటి ద్వారా పుష్కలంగా నీరు అందిస్తున్నాడని అనుకుందాం. కానీ వివిధ కారణాల వల్ల ఆ నాలుగు బోరుబావుల్లో ఒకటి కుంగిపోయింది. ఆ బోరుబావి కుంగిపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు–నేల బలహీనంగా ఉండట లేదా ఎవరో ఈర్ష్యతో కావాలనే పాడుచేయడం వంటివి. ఆ బోరుబావి కొంతకాలం ఉపయోగించలేనిదిగా మారుతుంది. కానీ ఆ నష్టం ఆ ఒక్క బోరుబావికే పరిమితం. మిగతా మూడు బోరుబావులు సక్రమంగా పనిచేస్తున్నప్పుడు, అన్ని బోరుబావులు పనికిరావని చెప్పడం అర్థం లేనిది అవుతుంది. అంతకంటే ముఖ్యంగా, అలాంటి మాటలు చెప్పేవారిని దుష్ప్రచారం చేస్తున్న వారిగా అనుమానించాల్సి వస్తుంది. కాళేశ్వరం విషయంలో కూడా ఇదే జరుగుతున్నది. ప్రపంచ బ్యాంక్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఇటీవలే గుర్తించింది. తలసరి ఆదాయం ఆధారంగా, దేశంలో అప్పర్ మిడిల్ ఇన్‌కమ్ వర్గంలోకి వచ్చిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా పేర్కొన్నది. దీనిలో కాళేశ్వరం పాత్ర ప్రముఖంగా ఉన్నది. కాళేశ్వర ఆలయం సమైక్య రాష్ట్రంలో పెద్దగా గుర్తింపు పొందలేదు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎక్కువగా ప్రాచుర్యంలోకి వచ్చింది. మేడిగడ్డ బరాజ్, కన్నెపల్లి పంప్‌హౌస్ వంటి నిర్మాణాలు ఈ ఆలయానికి సమీపంలో ఉండటం వల్ల, కాళేశ్వరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇక్కడ ఒక ముఖ్యమైన అంశాన్ని గమనించాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత యాదాద్రి, వేములవాడ, జోగులాంబ ఆలయాలు ఎంత వేగంగా భక్తుల మనసుల్లో స్థానం సంపాదించాయో, కాళేశ్వరం ఆలయానికి కూడా ఆధ్యాత్మిక గుర్తింపు లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక బరాజ్ అనడం తప్పు. దాని గేట్లు కుంగినాయనే ఇమేజ్ సామాన్య ప్రజల మనసులో ముద్రించేలా చేసిన ప్రయత్నం రాజకీయ వికృత క్రీడలో భాగంగా చేసిన కుటిల ప్రయత్నమని చెప్పవచ్చు. అందువల్ల, బురద రాజకీయాలు చేసే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వారిని ప్రోత్సహించి, అబద్ధాలను వ్యాప్తి చేసే అనుచరగణం పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఇది తెలంగాణ రైతులు, ప్రజలు ఆలోచించాల్సిన విషయం.

# పేదల ఉచిత కంప్యూటర్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రానికి సీఎస్ఆర్ నిధులకై ఎంపీ డాక్టర్ మల్లు రవి లేఖ

**స్పందించిన ఎంపీ డాక్టర్ మల్లు రవికి బద్దం సతీష్ గౌడ్ కృతజ్ఞతలు**



**మన తొలివెలుగు, గోషామహల్ ప్రతినిధి సంకర్షణ :** హైదరాబాద్ జిల్లా గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్ డివిజన్ ఇసామియా బజార్‌లో నిరుపేద యువతకు ఉచితంగా కంప్యూటర్ విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలను అందిస్తున్న సంస్థకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్ ) నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా స్పందించిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి బద్దం సతీష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇసామియా బజార్ వెల్ఫేర్ కమిటీ మరియు శ్రీ శ్రీ తపోవన్ ప్రభు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కేంద్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉచితంగా కంప్యూటర్ విద్య, డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలకు దోహదపడే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు అందిస్తున్నారు. అయితే, శిక్షణా కేంద్రం విస్తరణకు అవసరమైన మౌలిక వసతులు, కంప్యూటర్లు, ఫర్నిచర్ మరియు ఇతర సదుపాయాల కోసం సీఎస్ఆర్ నిధులు అవసరమని ఎంపీ డాక్టర్ మల్లు రవిని కోరగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బీ.ఐ) అధికారులకు తగిన సహాయం అందించాలని సిఫార్సు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ సెంట్రల్ మరియు ఇసామియా బజార్ వెల్ఫేర్ కమిటీ ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలోని పేద కుటుంబాల యువతకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించేందుకు సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ మల్లు రవికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ శిక్షణా కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే మరింత మంది పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇసామియా బజార్ వెల్ఫేర్ కమిటీ కార్యవర్గ సభ్యులు, శ్రీ శ్రీ తపోవన్ ప్రభు ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొని ఎంపీ డాక్టర్ మల్లు రవి చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

**మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం**

**ఉత్తమ అధికారులకు నగదు బహుమతులు ప్రకటన**



**మన తొలివెలుగు ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, వేగంగా పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం వీపనగండ్లలో బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లుతో ఆయన సమీక్ష నిర్వహించారు. వలస వెళ్లిన ఓటర్లను ఫోన్లలో సంప్రదించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేసిన సిబ్బందిని ప్రోత్సహించేందుకు తొలి బహుమతిగా రూ.10వేలు ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు నగదు పురస్కారాలు అందిస్తామని మంత్రి ప్రకటించారు.

## నాగర్‌కర్నూల్‌లో కలపాలని రాత్రి వేళా ధర్నా




**మన తొలివెలుగు ఉమ్మడి మహబూబ్?నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** తమ తల్పునూర్ గ్రామాన్ని వనపర్తి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలంటూ అఖిల పక్ష జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు శనివారం నాటికి 33వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు, నాయకులు చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి వేళల్లోనూ రోడ్లపైనే బైఠాయించి ధర్నా నిర్వహిస్తున్నారు. భౌగోళిక, రవాణా సౌకర్యాల దృష్ట్యా తమను నాగర్‌కర్నూల్‌లోనే ఉంచాలని, డిమాండ్ నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదని ఉద్యమకారులు స్పష్టం చేశారు.

## యువత తలుచుకుంటే సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ కదులుతుంది

**నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు యూత్ డిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదు**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** నిరుద్యోగులు తలుచుకుంటే మరో తెలంగాణ ఉద్యమం మొదలవుతుంది. రేవంత్ రెడ్డి కుర్చీ కదులుతుందని మహేశ్వరం మండలం బీ.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు గుర్రంపల్లి మహేందర్ యాదవ్ ఆరోపించారు. సరూర్ నగర్ లో యువ సంగ్రామం సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులను మభ్యపెట్టారని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. అధికార పీఠాలు కదిలిపోతాయని ఆయన హెచ్చరించారు.

## భద్రతకు స్పెషల్ బ్రాంచ్ కవచం

**వనపర్తి జిల్లా ఎస్పీ సునితా రెడ్డి**






**మన తొలివెలుగు,? ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** జిల్లా భద్రతా వ్యవస్థలో స్పెషల్ బ్రాంచ్ విభాగం కీలక పాత్ర పోషిస్తోందని, నేర నియంత్రణకు ఈ సమాచారమే బలమైన కవచమని జిల్లా ఎస్పీ సునితా రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి సమాచార సేకరణతో నేరాలను ముందుగానే అడ్డుకోవడం సాధ్యమవుతుందన్నారు. పాస్‌పోర్ట్, ఉద్యోగ వెరిఫికేషన్లు, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల జారీలో పారదర్శకతతో వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. సమన్వయం, క్రమశిక్షణతో పనిచేసి పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సైలు మంజునాథ్ రెడ్డి, నరేష్, పర్వతాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజినపల్లిలో 111 బస్తాల నకిలీ డీఏపీ స్వాధీనం

**రంగంలోకి కలెక్టర్, ఎస్పీ సంగ్రామ్ సింగ్**

**కర్ణాటక ముఠా పనేనని అనుమానం**





**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** మండలంలోని మహదేవునిపేట గ్రామంలో భారీగా నిల్వ ఉంచిన 111 బస్తాల నకిలీ డీఏపీ ఎరువులను వ్యవసాయ, పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. కర్ణాటకకు చెందిన కొందరు వ్యక్తులు మార్కెట్ ధర కంటే తక్కువగా బస్తా రూ.16-17 వందలకే విక్రయించడంతో స్థానిక ఏడుగురు రైతులు వీటిని కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ?స్వాధీనం చేసుకున్న బస్తాల నుంచి నమూనాలను సేకరించి వెంటనే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వ్యవహారంపై ఎస్పీ మాట్లాడుతూ.. రైతులను మోసం చేసే నకిలీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే బిల్లులతో ఎరువులు కొనాలని సూచించారు. తనిఖీల్లో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ షంషద్దీన్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**మన తొలివెలుగు, ?ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** రైస్‌మిల్లు డ్రైవర్లు, హమాలీలకు ఉపాధి భద్రత కల్పిస్తూ సమగ్ర చట్టం చేయాలని, వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతి శీల రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పెబ్బేరులోని పలు రైస్‌మిల్లుల్లో యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు శ్రమిస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. మిల్లుల్లో పనిచేసే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్ వంటి చట్టాలు అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, నెలకు రూ.9వేల కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు నంబి శ్రీను, పెబ్బేరు అధ్యక్షుడు వడ్ల శ్రీను, అఫ్సర్, శేఖర్ రెడ్డి, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండేలా, అందెశ్రీ జయంతి వేడుకలు



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో నెల్సన్ మండేలా 108వ జయంతి, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ 65వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ.. జాతి వివక్షపై పోరాడిన నల్లసూర్యుడు నెల్సన్ మండేలా, తన పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఊపిన లోకకవి అందెశ్రీల జీవితాలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' నేడు రాష్ట్ర అధికారిక గీతంగా నిలవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, డా. నరసింహ శర్మ, గంధం నాగరాజు, దేవన నాయుడు, శ్రీనివాసులు శెట్టి, విద్యార్థులు పాల్గొన్నారు.


## యువ సంగ్రామ సదస్సుకు యాచారం యువత




**మన తొలివెలుగు, ఇబ్రహీంపట్నం ప్రతినిధి సిహెచ్ రాజు :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'కు యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి యువత భారీగా తరలివెళ్లారు. సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన సభ కోసం జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పర్యవేక్షణలో, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తరలింపు ర్యాలీని నిర్వహించారు. గ్రామగ్రామాన గులాబీ శ్రేణులు 'జై తెలంగాణ' అంటూ నినదిస్తూ నిరుద్యోగులు ముందుకు సాగారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి




**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఎన్. హరీష్ :** వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంతో పాటు చెన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డీ జబ్బార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయా పాఠశాలలను సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదుల హైస్కూల్‌లో శిథిలావస్థకు చేరిన వంటగదికి మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యార్థులకు నాసిరకం బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని, ప్రచారానికే పరిమితం కాకుండా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భోజన మెనూ ఛార్జీలు పెంచాలని, విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమావేశాల కోసం మీటింగ్ హాల్, లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. ?చెన్నారం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫిల్టర్ వాటర్, వాచ్‌మెన్, అటెండర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడ్డికోపుల మహేష్, కోడిగంటి రాజశేఖర్, శీను, రమేష్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యం ప్రసాదించిన అత్యంత విలువైన హక్కు

అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** ఓటు హక్కు ప్రజాస్వామ్యం ప్రసాదించిన అత్యంత విలువైన హక్కు కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి  అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ  ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బీఎల్ఓ , బీఎల్ఏ అందర్నీ సమన్వయ పరిచి ఓటర్లకు ఏ విధంగా వివరించాలో దిశా నిర్దేశం చేశారు.  అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా చేయవలసిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు. అర్హులైన ఓటరు అందరికీ వారి సవరణ ఓటరు గుర్తింపు కార్డును పొందేలా తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఏ రోజు అప్లికేషన్ ఆరోజు డిజిటలైజేషన్ చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా  వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, విజయవంతం చేస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఏ,  బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సహాయపడే విధంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ప్రారంభించాలని డీ.బీ.ఆర్ సూచించారు. బీఎల్ఏలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటర్ల నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు.  సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే సహించబోమని స్పష్టం చేశారు. మరణించిన వారి పేర్లను తొలగించి, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి కచ్చితంగా వివరాలు సేకరించాలని, అవసరమైతే స్థానికులు సహకారం తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో తప్పుల సవరణకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేఎల్ఆర్, డీబీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు అందించే తోడ్పాటు అభినందనీయమని పాటిమట్ల సర్పంచ్ బండ రమా విజయ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాటిమట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ సత్తయ్య, ప్రముఖ నాయకులు సర్వారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు, సహాయం అందించడం ద్వారా వారిలో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. సేవా దృక్పథంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేసిన రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయురాలు వినీత, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్ :** పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి  హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి  పేర్కొన్నారు. హైదరాబాద్కు చెందిన స్పేస్-టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం అంతరిక్ష సాంకేతిక రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి  అన్నారు. అంతరిక్ష అన్వేషణలో భారత యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తల ప్రతి భను ప్రపంచానికి చాటిచెప్పే ఘనత స్కైరూట్కు దక్కిందని ప్రశంసించారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఉదారత

అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**మన తొలివెలుగు, గద్వాల జిల్లా ప్రతినిధి గడ్డం సుధాకర్ :** పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు స్వచ్ఛమైన త్రాగునీటి అవసరాల కోసం శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత, సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించి గొప్ప ఉదారతను చాటుకున్నారు. శనివారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదులు,  సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో త్రాగు నీటి సమస్య ఉందని, అలాగే డిజిటల్ క్లాస్ రూమ్ (ఐ.ఎఫ్.పీ) ఏర్పాటు చేయాలని విద్యార్థులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఆధునిక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్  డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యాన్ని, అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్వో ప్లాంట్ త్రాగునీటి వసతిని కల్పించడానికి బండ్ల రాజశేఖర్ రెడ్డి ముందుకు రావడంతో గద్వాల్ ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి డిజిటల్ విద్యా వసతులను కల్పించేందుకు, మౌలిక వసతుల కల్పనలో భాగస్వాములైన శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి సేవా నిరతి ఎంతో అభినందనీయమన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచిన బండ్ల రాజశేఖర్ రెడ్డి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సర్ ఓటర్ల సవరణ ఫారమ్‌లపై కీలక సమీక్ష





క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని డివిజన్ అధ్యక్షులకు పిలుపు

**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి కీలక సమీక్షా సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్, మేడ్చల్ పార్లమెంట్ కాంగ్రెస్ కనెక్ట్ ఇంచార్జి పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్, మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్ / టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల అధ్యక్షులతో కలిసి వారు ఎన్యుమరేషన్ ఫారమ్‌లపై సుదీర్ఘంగా చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై డివిజన్ అధ్యక్షులకు, పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల సంఘం జారీ చేసిన  (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ) ప్రకారం ప్రతి బూత్ పరిధిలో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, పరిశీలన మరియు ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, పరిశీలన, ఓటర్లకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై నాయకులకు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వచ్చే చర్మవ్యాధుల నివారణకు గోరింటాకు దివ్య ఔషధం

శరీరాన్ని చల్లబరిచి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని  లార్డ్స్ స్కూల్ చైర్మన్ శ్రీ సిద్ధాల బీరప్ప తెలిపారు. లార్డ్స్ హైస్కూల్, జిల్లెలగూడలోని లార్డ్స్ హైస్కూల్ ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఆషాఢ ఆహ్లాదోత్సవం -- మెహందీ ఫెస్ట్ అత్యంత వైభవంగా నిర్వహించింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస విశిష్టతను చిన్నారులకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకున్న చిన్నారులు మెహందీతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. తల్లిదండ్రులు కూడా చిన్నారులతో కలిసి ఆనందోత్సాహాలతో ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల నిర్వహిస్తున్న ఇటువంటి వినూత్న కార్యక్రమాలు పిల్లలలో ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన, సృజనాత్మకతను పెంపొందిస్తాయని కొనియాడారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ భారతీయ పండుగలు, ఆచారాలు, సంప్రదాయాల వెనుక ఉన్న గొప్ప భావాన్ని చిన్నారులకు ఆనందదాయకమైన పద్ధతిలో పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నేర్చుకునే విద్య పిల్లల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ఎల్. మారియన్ మాట్లాడుతూ, ఆషాఢ మాసం ప్రకృతి పచ్చదనానికి, కుటుంబ బంధాలకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ నెలలో మహిళలు మెహందీ ధరించడం ఆనందం, ఆరోగ్యం, శుభసూచకతకు ప్రతీకగా భావిస్తారని



వివరించారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మెహందీ అలంకరణలు, సంప్రదాయ వస్త్రధారణ, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని కనుల పండువగా మార్చారు. భారతీయ సంస్కృతి సౌందర్యాన్ని ప్రతిబింబించిన ఈ ఆషాఢ మెహందీ ఉత్సవం అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చిందన్నారు.

## ప్రతిభ మీది.. ప్రోత్సాహం మాది

మోత్కూర్ పూర్వ విద్యార్థుల సంఘం అద్భుత సాయం

**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎందరో దాతలు ముందుకొస్తారని మోత్కూర్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పోచం నారాయణ అన్నారు. మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించిన తల్లిదండ్రుల అభినందన సభ లో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం రూ. 46,000 నగదు పురస్కారాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొణతం రాధాబాయి - కోదండరావ్ స్మారకార్థం వారి కుమారులు దామోదర్ రాయుడు, చక్రధర్ రావులు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. అలాగే, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోచం కిష్టమ్మ - సత్తయ్యల జ్ఞాపకార్థం వారి కుమారుడు పోచం నారాయణ నగదు



పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ ప్రమీల రాములు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ఇలా ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మొగుళ్ళపల్లి సోమయ్య, అవిశెట్టి అవిలిమల్లు, వారాల యాదగిరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి జగదీశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు పంచుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తూ, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన జగదీశ్వర్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోమల్లు, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, దాసరి తిరుమలేష్, దబ్బటి శైలజ, కూరెళ్ల పరమేష్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు కట్టా ఇంద్రజ్యోతి, సింగల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డిలతో పాటు పార్టీ ముఖ్య నాయకులు కోక బిక్షం, తాటి లక్ష్మణ్, అన్నందాస్ విద్యాసాగర్, నేర్లకంటి మచ్చగిరి, కంచర్ల క్రాంత్ కుమార్ రెడ్డి, గనగాని రాజేష్, జిట్ట సాయి కుమార్, పొన్నెబోయిన మచ్చగిరి, దాసరి నవీన్, బందెల శ్రీను, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్, మొరిగాల శీను, మరిగాల వెంకన్న, మలిపెద్ద మల్లారెడ్డి, హసనూరి యాదగిరి, కూరెళ్ల ఇంద్ర శేఖర్, కూరెళ్ల సురేష్, కల్వల శోభన్, అన్నందాస్ మచ్చగిరి, దండ్ల కళ్యాణ్, దాసరి ఎలేందర్, బుర్ర వెంకన్న, వడ్డేపల్లి యాదగిరి తదితర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండ, వానలకు ఇబ్బంది పడే కార్మికుల సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తా

బాలాపూర్ చౌరస్తా భవన నిర్మాణ కార్మిక కూలీలకు అండగా కేఎల్ఆర్



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** రోజువారీ ఉపాధి కోసం కూడళ్లలో ఎండనక, వాననక నిలబడే దినసరి కూలీల ఆత్మగౌరవాన్ని, భద్రతను కాపాడేందుకు వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కూలీలకు హామీ ఇచ్చారు. ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని బాలాపూర్ చౌరస్తాలో రోజువారీ కూలీలు రోజు దాదాపు 15 వందల మంది చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస వసతులు లేక సతమతం అవుతున్నారు. రోడ్డు ఇరుకుగా ఉండడంవల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నరనీ ఈ సమస్య కార్మిక సంఘం నాయకులు, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తెలుసుకొని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డికి తెలియజేసారు. గోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు కేఎల్ఆర్ విచ్చేసి కూలీలతో మాట్లాడి పడుతున్న ఇబ్బందులు చూసి అతి త్వరలో చక్కటి పరిస్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి తో పాటు గట్టు వీరయ్య, పన్నాల సురేష్, జగన్ సత్యం, మాజీ కోప్షన్ సభ్యులు జెటవత్ రవి నాయక్, మహిళా అధ్యక్షులు కాట్నే పద్మ మహిళ స్టేట్ సెక్రటరీ ఎరవెల్లి అరుణ, అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరివత్ స్వామి నాయక్, మండల యూత్ ఉపాధ్యక్షులు వరికుప్పల శివ, ఆలేటి గిరిబాబు, గడివేముల కృష్ణ , మట్ట సత్యనారాయణ ,గుడేటి లక్ష్మా చారి నర్సింహా, దేరింగుల వంశీ , కేతావత్ చిన్న మూడవత్ లోకేష్ మూర్తి, అంజయ్య బాకు జానయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీలో ఘనంగా క్యాచ్ ది రైన్



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** భావితరాలకు జల భద్రతను అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జల శక్తి అభియాన్ – జల భగీదారి (జేఎస్ జేబీ 3.0)" లో భాగంగా.. మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో శనివారం 'క్యాచ్ ది రైన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ.. పడిపోయే ప్రతి వర్షపు బొట్టునూ భూగర్భంలోకి మళ్లించి, నీటి నిల్వలను పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్షపు నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. వార్డు ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు, వర్షపు నీటిని నిల్వ చేసుకునే పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో జల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ జల భగీదారి అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, 1వ వార్డు కౌన్సిలర్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎల్‌నినో ముప్పు.. పంటల మార్పిడిపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షాధార సాగుపై ఆధారపడే రైతులకు నష్టాలు కలగకుండా పంటల మార్పిడిపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లాలో ఎల్‌నినో ప్రభావం కనిపించే అవకాశం ఉన్నందున, వర్షాధార రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి పంటల మార్పిడిపై చైతన్యపరచాలని సూచించారు.

## యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** సరూర్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామం సదస్సు విజయవంతమైందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ అపూర్వ స్పందన, అచంచలమైన మద్దతు, క్రమశిక్షణతో పాల్గొనడం ఈ సభను చారిత్రాత్మక విజయంగా నిలిపాయన్నారు. యువత హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం జరిగిన ఈ మహాసభకు అందరి సహకారం మరువలేనిదన్నారు. యువత ఆకాంక్షల సాధన కోసం పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేసిన నిరుద్యోగ యువతీ యువకులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజాప్రతినిధులకు ప్రతి బీఆర్ఎస్ కుటుంబ సభ్యునికి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ అద్దె వాహనాల రెంట్ రూ.55 వేలకు పెంచాలి

బకాయిలను వెంటనే చెల్లించాలి

లేకుంటే ఉద్యమం ఉద్ధృతం

రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య



**మన తొలివెలుగు, గోషామహల్ ప్రతినిధి సంకర్షణ :** ప్రభుత్వ కార్యాలయాల్లో అద్దె ప్రాతిపదికన నడుస్తున్న వాహనాల నెలవారీ అద్దెను ప్రస్తుతం అమలులో ఉన్న రూ.34 వేల నుంచి రూ.55 వేలకు పెంచాలని ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ హైర్ వెహికిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు గణనీయంగా పెరగడంతో ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న అద్దె వాహన యజమానులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో అద్దె రేట్లను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సవరించి రూ.55 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. వాహన యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్చిస్తానని ఆర్. కృష్ణయ్య హామీ ఇచ్చారు. వచ్చే నెలలోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ హైర్ వెహికిల్ అసోసియేషన్ ప్రతినిధులు, వాహన యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని మోత్కూర్ ఇన్స్పెక్టర్ (సిఐ) వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన కడమంచి రాజు ఆధ్వర్యంలో పట్టణంలో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, పలువురు వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు, ప్రాణ రక్షణకు హెల్మెట్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించాలని కోరారు. సామాజిక బాధ్యతతో వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసిన నిర్వాహకులు కడమంచి రాజును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సోమనర్సయ్య, స్థానిక పోలీసు సిబ్బంది మరియు పలువురు వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

## పాటల పోటీలకు విశేష స్పందన






**మన తొలివెలుగు, ?ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** సిటిజన్ న్యూస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన 'స్వరాంజలి' సినీ మధుర గీతాల పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ నేతృత్వంలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ?ఈ సందర్భంగా ఆర్గనైజర్ డి. రవిప్రసాద్ మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా, చదువుతో పాటు కళలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మొదటి విడతగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, రెండో విడతలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ?ధైర్యంగా ముందుకు వచ్చి పాటలు పాడిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రఘునందన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా ఏదుల ఎంఈఓ డి. ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ఉమా, లెక్చరర్ రంజిత్, ప్రజానాట్యమండలి సభ్యులు నందిమల్ల రాములు, గాయకులు సాంబయ్య, గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు"ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శిస్తూ హైదరాబాద్ శివారులోని సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసింది. యువ సంగ్రామ సదస్సు పేరుతో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇకపై గతంలో చేసిన తప్పులు పునరావృతం కావని చెప్పుకొచ్చారు. నిరుద్యోగుల బాధ్యత తానే తీసుకుంటానని కూడా వెల్లడించారు.తెలంగాణ వచ్చిన తర్వాత చాలా జాగ్రత్తగా రాష్ట్రాన్ని పాలించామన్నారు కేటీఆర్. ఈ క్రమంలో చాలా తప్పులు జరిగాయని ఒప్పుకున్నారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయిన వారంతా ఇప్పుడు ఇంటింటికీ వెళ్లి చెప్పాలని పిలుపునిచ్చారు. ?లీ కాంగ్రెస్ నేతల మాటలు నమ్మలేదని చెప్పి ఢిల్లీ నుంచి నేతలను తీసుకొచ్చి ఇక్కడ యువతను మోసం చేశారని అన్నారు. ఇప్పుడు వారంతా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దమ్ముంటే ఇప్పుడు అశోక్‌నగర్‌కు రావాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన నోటిఫికేషన్స్‌ను తాము భర్తీ చేసిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటుందని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు నోటిఫికేషన్స్‌తో నిరూపిస్తూ తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. "వివిధ యూనివర్శిటీ నుంచి తరలి వచ్చారు. వివిధ కోచింగ్ సెంటర్‌ల నుంచి తరలి వచ్చారు. యువశక్తి శివమెత్తితో పోరాటాలు పోటెత్తుతాయి. మీరు గళాలు గర్జిస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి. రేపటి తరాన్ని దగా చేయవచ్చునా, ఒక మహాద్రోహాన్ని, జరిగిన మోసాన్ని గుర్తు చేసుకొని మోసకారులకు బుద్ది చెప్పడానికి ఈ సమావేశం. ఇదే ప్రాంతంలో దగా జరిగింది. కాంగ్రెస్ 2023లో మీటింగ్ జరిగింది. ప్రియాంకా గాంధీ ఫేక్ కాగితం విడుదల చేశారు. దాన్ని యూత్ డిక్లరేషన్ అని పేరు పెట్టారు. యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు. ఒక్కటి కూడా నెరవేరలేదు. ఇంత మోసం చేసే వారిని ఏం అందమో ఆలోచించండి. జిత్తుల మారిన కాంగ్రెస్ యువతరాన్ని మోసం చేసింది. చైతన్యవంతులైన ప్రజలు కాంగ్రెస్ చేతిలో మోసపోయారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన నిరుద్యోగులు ఇప్పుడు బాధపడుతున్నారు. రెచ్చగొట్టి ఓట్లు వేయించుకొని నమ్మి నట్టేట ముంచిన వారికి బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇద్దామా? యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు లేకుండా పోతారనే మెసేజ్ వెళ్లాలి" అని అన్నారు. నిరుద్యోగ యువతతో పెట్టుకున్న రేవంత్ రెడ్డికి హిట్లర్ కంటే దారుణమైన పతనం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాగుపడింది కాంగ్రెస్ పెద్దలు, వారి బంధువులేనని అన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు.ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

# క్షేత్రస్థాయిలో పత్తి పంటలు పరిశీలన

**డాక్టర్ పి.వి. సత్యనారాయణపోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో పత్తి పంటల పరిశీలన**

**రైతులతో ముఖాముఖి సమావేశం**

**నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**



**సి.బెళగల్ :** కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని పోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటలను ఆచార్య ఎన్.జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఒెఔఉఖీంజ), గుంటూరు వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.వి. సత్యనారాయణ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనతో పాటు కర్నూలు సంయుక్త వ్యవసాయ సంచాలకురాలు (ఏఅం) పి.ఎల్. వరలక్ష్మి, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పలు పత్తి పొలాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి పంట పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వైస్ ఛాన్సలర్‌కు వివరించారు. మండలంలో అధిక శాతం రైతులు వర్షాధార పద్ధతిలోనే పత్తి సాగు చేస్తున్నారని, ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణం పూర్తిగా మారిపోవడం వల్ల పంట తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు భారీగా పెట్టినా దిగుబడిపై ఆశలు దాదాపు లేకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పంటలను పరిశీలించిన అనంతరం డాక్టర్ పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పత్తి సాగుపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ముఖ్యంగా జూన్ నెలలో విత్తిన పత్తి పంటల్లో మొక్కలు మొలకెత్తినప్పటికీ సరైన పెరుగుదల కనిపించలేదని తెలిపారు. చాలా చోట్ల మొక్కలు కేవలం 5 నుంచి 10 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే పెరిగాయని, చాలా తక్కువగా ఉండడంతో మొక్కల పెరుగుదల పూర్తిగా దెబ్బతినిందని వివరించారు మే నెలలో తొలకరి వర్షాలను నమ్ముకొని ముందుగానే విత్తనాలు వేసిన రైతులు పొలాలలో ప్రస్తుతం పూతదశ ప్రారంభమైనప్పటికీ మొక్కలు పూర్తిస్థాయిలో ఎదగక పోవడం వల్ల ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ మాత్రమే పూత రావడం పంటలో ఏకరూపత లేకపోవడం ఆందోళన కర్ర విషయమని పేర్కొన్నారు ప్రస్తుతం నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు తగినంత వర్షపాతం లేకపోవడం నేలలో తేమ కొరత వంటి కారణాలవల్ల పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు రైతులు అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంట ఆశించిన స్థాయిలో లేకపోవడం విచారకరమని అన్నారు ఈ సందర్భంగా రైతులు వైస్ ఛాన్సలర్ ను కలసి తమ సమస్యలను వివరించారు దాదాపు 80% పత్తి సాగు పూర్తిగా వర్షధారంగా జరుగుతుందని ఈ ఏడాది వర్షపాతం కారణంగా వేలాది ఎకరాల్లో పంట దెబ్బతినిందని తెలిపారు ఇప్పటికే అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పంట నష్టాన్ని అధికారికంగా గుర్తించి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే నష్టపోయిన పంటలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించాలని కోరారు రైతుల వినతిని శ్రద్ధగా విన్న డాక్టర్ పీవీ సత్యనారాయణ సానుకూలంగా స్పందించారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాలు శాస్త్రవేత్తల అభిప్రాయాలు పంటల వాస్తవ పరిస్థితులను సమగ్రంగా నమోదు చేసి ప్రత్యేక ంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన నివేదికను సిద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు రైతులకు శాస్త్రీయ సూచనలు అందిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు ఈ పర్యటనలో విస్తరణ సంచాలకులు డాక్టర్ జి రామచంద్రరావు సహాయ సంచాలకులు డాక్టర్ వి జయలక్ష్మి నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శారద జయలక్ష్మి ( ఏరువాక కేంద్రం కర్నూలు ,)కర్నూలు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ బనవాసి శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి ఆర్ ఏ ఆర్ ఎస్ నంద్యాల శాస్త్రవేత్త వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

**బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి హెచ్చరిక**

**బహుద్దూర్‌గూడ రైతులకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్**

**నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలింపు..**

**సంఘీభావం తెలిపిన షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు**

**రంగారెడ్డి :** శంషాబాద్ మండలం బహుద్దూర్‌గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. భూముల సేకరణ కోసం అధికారులు గ్రామానికి చేరుకోగా, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు, సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న బాధిత రైతులు, గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం ఆయనను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు రాజా వరప్రసాద్, రాంబల్ నాయక్, వంకాయల నారాయణ రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్ నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కార్తీక్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన తాను వెనక్కి తగ్గేది లేదన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. "అరెస్టులతో భయపడేది లేదు. రైతులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు. రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం" అని కార్తీక్ రెడ్డి అన్నారు. బహుద్దూర్ గూడ రైతులకు న్యాయమైన పరిహారం, ప్రభుత్వం నుంచి



స్పష్టమైన హామీలు ఇవ్వకుండా బలవంతంగా భూములు సేకరించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## పేద విద్యార్థులకు అండగా చైతన్య యూత్ అసోసియేషన్



**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ :** పాతబస్తీ శాలిబండలోని రీఫాయం హై స్కూల్ లో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు వందల మంది పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అధిదులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబర్ అల్లం రాకేష్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. పేద విద్యార్థులకు అండగా చైతన్య యూత్ అసోసియేషన్ నిలవడం చాలా సంతోషకరమని, ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తామని చదువే భవిష్యత్తుకు బాట విద్యార్థులకు చదువులో ఎలాంటి ఆటంకం రాకుండా మా అసోసియేషన్ ఎప్పుడూ సహాయం చేస్తుందనీ యువత సమాజ సేవలో ముందుండాలని విద్యార్థులే దేశ భవిష్యత్తు అని చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమంలో కె. నికాంత్, భాస్కర్, సాయినాథ్ యాదవ్, వెంకటేష్, దినేశ్, డాక్టర్ సుశీల్ కుమార్, కాళీ ప్రసాద్, రితేష్, పరమేశ్వర్ యాదవ్, సతీష్, కార్తిక్, పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందించిన సంఘ సభ్యులను పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు అభినందించారు.

## యువ సంగ్రామ సదస్సుకు తరలిన బాలాపూర్ 62వ డివిజన్ నాయకులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు బాలాపూర్ 62వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, నిరుద్యోగులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా బయలుదేరారు. యువత సమస్యలపై గళమెత్తుతూ, యువతకు ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు తండోపతండాలుగా తరలి వచ్చి విజయవంతం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా ప్రసంగాలు పార్టీ శ్రేణుల్లో, యువతలో తీవ్ర ఉత్తేజాన్ని నింపాయని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఆయన హెచ్చరించిన తీరు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి సిల్వేరు సాంబశివ, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, హరి గౌడ్, విజయ్, శివ, పాండు, నరేందర్, రవి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, సిల్వేరి సాంబశివ, రాళ్లబండి కుమార్ గౌడ్, బద్రి నాయక్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, సత్తార్, అమర్ సింగ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి, ఈటెల మధ్య సయోధ్య రంగంలోకి దిగిన అధిష్టానం

**హైదరబాద్:** తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం. దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది. అందులో భాగంగా ముందు పార్టీని దారిలో పెట్టాలని చూస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అడుగుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాలు, బలహీనతలపై స్టడీ చేస్తోంది. ఈ రిపోర్టుల్లో నేతల మధ్య కోఆర్డినేషన్ లేదని తేలింది. అసలు ఒకరిద్దరు నేతల మధ్య సఖ్యత లేదని, తారాస్థాయిలో విభేదాలు ఉన్నట్టు వెల్లడైంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన రిపోర్టులను పరిశీలించిన అనంతరం ముందుగా పార్టీ నేతలను దారిలోకి తీసుకురావాలని చూస్తోంది. ముఖ్యంగా ఈటల రాజేంద్ర, బండి సంజయ్ మధ్య ఉన్న విభేదాలు పార్టీకి చాలా ఇబ్బందిగా మారుతున్నాయని తెలుసుకుంది. ముందు వారిద్దరితోనే పార్టీ ప్రక్షాళన మొదలుపెట్టాలని చూస్తోంది. దీని కోసం పార్టీ దూతగా అభయ్ పాటిల్‌ను ఢిల్లీ నుంచి పంపించారు. అభయ్‌పాటిల్ వచ్చీరాగానే సంజయ్, ఈటలతో భేటీ రిపారు. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఈ సీక్రెట్ సమావేశం జరిగింది. ఇద్దరి నేతలు వారి వారి సమస్యలను ఆయన ముందు ఉంచారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఒకరంటే ఒకరికి పడటం లేదని తేలింది. ఒకరిపై ఒకరు సీరియస్ ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై అధిష్ఠానంతో మాట్లాడతాని ప్రస్తుతానికి కోఆర్డినేషన్‌తో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇరువురి నేతలకు అభయ్ హైకమాండ్ మాటగా చెప్పినట్టు తెలుస్తోంది. ఈ సమావేశం జరిగిన తర్వాత ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడామని అన్నారు.నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని వాటికి చెక్ చెప్పడానికే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. ఒక కుటుంబ పార్టీగా తాము మాట్లాడుకున్నామని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికే అంతా కలిసి కట్టుగా పని చేస్తామని తెలిపారు. తెలంగాణ మహిళా రిజర్వేషన్లు, సీట్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. తెలంగాణ జమిలీ ఎన్నికలే వస్తాయని లక్ష్మణ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈటల రాజేందర్, బండి సంజయ్ ఎంపీ లక్ష్మణ్ పక్కనే ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067